ప్రజాశక్తి

సోమవారం 24 జులై 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

విద్యుత్ భారాలు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై ప్రజా బ్యాలెట్

విద్యుత్ భారాలపై విజయవాడ సింగ్‌నగర్‌లో ప్రజా బ్యాలెట్ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

వార్త 8లో

మణిపూర్ ఘటనపై నిరసన ప్రదర్శనలు

విజయవాడ లెనిన్‌సెంటర్‌లో అభ్యుదయ, లౌకిక, ప్రజాసంఘాల నిరసన ప్రదర్శన

వార్తలు లోపలి పేజీల్లో

నేడు శంకుస్థాపన

- రాజధానిలో ప్రతిష్టాత్మకంగా ఇళ్ల నిర్మాణం
- కోర్టు తీర్పులు ఆటంకం కాదు : మంత్రి ఆదిమూలపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని గ్రామాల్లో ఆర్-5జోన్ పరిధిలో గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన పేదలకు కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి సోమవారం సిఎం జగన్ శంకుస్థాపన చేయనున్నారు. గత రెండేళ్లుగా ఇళ్లస్థలాల పంపిణీపై ఎన్నో వివాదాలు ఏర్పడగా ఎట్టకేలకు మే 26న సిఎం జగన్ వెంకటపాలెంలో 50,793 మందికి ఇళ్ళ స్థలాల పంపిణీని ప్రారంభించారు. ఇళ్లస్థలాల పంపిణీపై ప్రతిపక్షాలు,రైతులు ఎన్ని విమర్శలు చేసినా ప్రభుత్వం ఒక్క అడుగు కూడా వెనక్కి తగ్గలేదు. పేదలకు ఇళ్లనిర్మిస్తే రాజధానిలో డెమోగ్రాఫిక్ ఇన్ బ్యాలెన్స్ వస్తుందని హైకోర్టులో అనేక మంది పిటీషన్లు దాఖలు చేశారు. ఇందుకు ప్రభుత్వం పలు మార్లు కౌంటర్లు దాఖలు చేసింది. పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి తీరాలని పట్టుదలతో ప్రయత్నించింది. సుదీర్ఘ విచారణ అనంతరం స్థలాల పంపిణికి సుప్రీంకోర్టు పచ్చజెండా ఊపడంతో గతనెల 26నుంచి

స్థలాలు పంపిణీ ప్రారంభం అయింది. మొత్తం 25 లేఅవుట్లలో తగిన మౌలికసదుపాయాలతో గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన వారికి స్థలాలతో పాటు వెంటనే ఇళ్లు మంజూరు చేశారు. మొత్తం 47 వేల ఇళ్ల నిర్మాణం చేపటనున్నారు. తొలిదశలో 35 వేల ఇళ్లను షేర్ వాల్ టెక్నాలజీ తో తక్కువ ఖర్చుతో, వేగంగా నిర్మాణాలు చేస్తున్నట్టు మంత్రి ఆదిమూలపు సురేష్ ఆదివారం వెంకటపాలెంలో తెలిపారు. కోర్టు (మిగతా 6లో)

సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు

- పిహెచ్‌సిల్లో అందుబాటులో 205 రకాల మందులు
- కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గీతాబాయి

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

సీజనల్ వ్యాధుల నియంత్రణకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డిఎంఅండ్‌హెచ్‌ఓ) డాక్టర్ జి.గీతాబాయి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. పిహెచ్‌సిల్లో అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచామన్నారు. వ్యవసాయ సీజన్‌లో పాముకాటు బెడద ఎక్కువగా ఉంటుందని, దీనికి అవసరమైన యాంటి స్నేక్ వీనం ఇంజక్షన్లను అన్ని పిహెచ్‌సిల్లో

అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలు, గ్రామీణ ప్రాంత ప్రజలకు పిహెచ్‌సిల్లో అందుతున్న వైద్య సేవలపై ఆమె 'ప్రజాశక్తి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వివరించారు.

ప్రశ్న: సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకున్నారా?

జవాబు: జిల్లాలో ఫీవర్ సర్వే జరుగుతోంది. ఇప్పటికే 64.8 శాతం పూర్తయింది. జ్వర లక్షణాలను పరీక్షించి అవసరమైన వారికి మలేరియా, డెంగీ టెస్టులు నిర్వహిస్తున్నాం. 95 సస్పెక్టెడ్ ఫీవర్ కేసుల రక్త నమోనాలను ల్యాబ్ పరీక్షలకు పంపాం. వైరల్ జ్వరాలే ఎక్కువగా ఉన్నాయి. ఇంకా 11 టెస్టులకు (మిగతా 6లో)

ఆర్‌కె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మధు, సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజా ఉద్యమాలతో ఆర్‌కె మమేకం

సంస్మరణ సభలో వక్తలు

ప్రజాశక్తి-విజయవాడ: చిన్ననాటి నుంచి కమ్యూనిస్టు భావాలతో ప్రస్థానం సాగించి, ప్రజా ఉద్యమాలతో ఆర్‌కె మమేకమయ్యారని పలువురు వక్తలు అన్నారు. సిపిఎం విజయవాడ నగర కమిటీ సభ్యులుగా, సిఐటియు నేతగా, ఎస్‌డబ్ల్యుఎఫ్ ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శిగా సుదీర్ఘకాలం పని చేసిన రాజమహేంద్రవరపు కోటేశ్వరరావు (ఆర్‌కె) సంస్మరణ సభ సిపిఎం విజయవాడ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం దుర్గాపురంలోని రజకవీధిలో జరిగింది. ముందుగా ఆర్‌కె చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభకు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షత వహించగా తొలుత సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పి.మధు మాట్లాడుతూ మతోన్మాద బిజెపి, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలను ఉధృతం చేయడం ద్వారా కమ్యూనిస్టు ఉద్యమం బలపడటానికి అవకాశముందని అన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ మార్క్సిజాన్ని నమ్మి చివరి వరకు అనేక ప్రజా ఉద్యమాల్లో రాజీలేని పోరాటం చేసిన ఆర్‌కె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక్క శాతం కూడా ఓట్లు లేని మతోన్మాద బిజెపికి రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు లొంగిపోయి సాగిలపడుతున్నాయని విమర్శించారు. ఆ పార్టీలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో మార్పు కోసం ఉమ్మడి పోరాటాలను ఉధృతం చేయడమే కోటేశ్వరరావుకు అర్పించే (మిగతా 6లో)

రాజేష్ ఆశయ సాధనకు భూ పోరాటాలు

సంస్మరణ సభలో వక్తలు

రాజేష్‌కు నివాళులర్పిస్తున్న వెంకట్, వై.వెంకటేశ్వరరావు తదితరులు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి: మురాల రాజేష్ నిర్వహించిన భూ పోరాటాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా ఆయన ఆశయాల సాధనకు కృషి చేద్దామని వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం నాయకులు అన్నారు. భూపోరాట యోధుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మురాల రాజేష్ సంస్మరణ సభ గుడివాడ కొత్త మున్సిపల్ ఆఫీస్ రోడ్డులో ఆదివారం జరిగింది. సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ ఎర్ర జెండాను నమ్మి భూ పోరాటాలు నిర్వహించిన రాజేష్ మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. బిజెపి రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నా వైసిపి, టిడిపి, జనసేలు నోరెత్తి మాట్లాడటం లేదన్నారు. మోడీ ప్రాపకం కోసం మణిపూర్ హింసపైన నోరెత్తలేని దుస్థితిలో ఈ మూడు పార్టీలున్నాయన్నారు. కేంద్రం తీసుకు వచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను సమర్ధించాయని గుర్తు చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రాజేష్ అనేక ఉద్యమాలకు ప్రాతినిధ్యం వహించారన్నారు. పెద్ద చదువులు లేకపోయినా మట్టిలో మాణిక్యంలా ప్రజా సమస్యలపైన భూ సమస్యలపైన పోరాటాలను నిర్వహించారన్నారు. పేదలకు ఆరాధ్యునిగా మారాడన్నారు. గుడివాడ డివిజన్‌లో ఎంపిలు, మాజీ ఎంపిలు పెద్ద ఎత్తున భూములు ఆక్రమించుకున్నా నియోజకవర్గంలోని వైసిపి, టిడిపికి చెందిన నాయకులు ఎవ్వరూ మాట్లాడటం లేదన్నారు. పెద్దలు పేదల భూములు (మిగతా 6లో)

పారిశుధ్య కార్మికులకు ఆర్థిక సహాయం...

ఆర్థిక సహాయం అందజేస్తున్న పారిశుధ్య కార్మికులు....

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తూ ఇటీవల ప్రమాదానికి గురైన కార్మికుడు, అనారోగ్యానికి గురైన కార్మికు లకు తోటి కార్మికులు ఆర్థిక సహాయం అందజేశారు. పంచా యతీలో నిధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదానికి గురై గాయపడ్డ వంగల సాంబశివరావు, కొంత కాలంగా అనారోగ్యానికి గురైన శేషం ముత్తయ్య ఇద్దరూ ఇంటి వద్దే ఉంటున్నారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులందరూ కలిసి తోటి కార్మికులకు చెరో రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం విశ్రాంతి తీసుకుంటున్న కార్మికులు ఇళ్ళకు వెళ్ళి వారిని పరామర్శించారు. అనంతరం గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు బెజ్జం భూషణం ఆధ్వర్యంలో వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేత

పుస్తకాలందజేస్తున్న ప్రదీప్

ప్రజాశక్తి - తిరువూరు : విద్యార్థులలో రోజురోజుకూ తగ్గుతున్న పఠనాశక్తిని పెంచేందుకుగాను మన ఊరు మన గ్రంథాలయం కార్యక్రమం చేపట్టినట్లు జెవి వి ప్రతినిధి, ఆంగ్ల ఉపాధ్యా యుడు ఎం.రాం ప్రదీప్. అన్నారు. రాజమండ్రికి చెందిన సుద ర్శన్ వితరణతో మూడు వేల రూపాయల విలువ చేసే పుస్తకాల ను విద్యా ర్థులకు ఆయన ఆదివారం అంద జేశారు. ఇప్పటి వరకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేయి పుస్తకాలు సేకరించినట్లు తెలిపారు.

బంగారం, వెండి చోరీ

ప్రజాశక్తి - మైలవరం : గ్రామంలోని శివాజీ వీధిలో విశ్రాంత డిప్యూటీ తహశీల్దార్ వరప్రసాద్ ఇంట్లో శనివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం వరప్రసాద్ కుమారుడు కర్నాటకలో ఉండడంతో నెలరోజుల క్రితం అక్కడికి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు.ఇదే అదనుగా భావించిన దొండగులు రాత్రి సమయంలో కిటికీ ఐరన్ గ్రిల్ తప్పించి దొంగలు ఇంట్లోకి జొర పడ్డారు. ఉదయాన్నే కిటికీ ఐరన్ గ్రిల్ తప్పించి ఉండడాన్ని గమనిం చిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇంట్లో ఉన్న విలువైన బంగారు, వెండి వస్తువులు చోరీకి గురైనట్లు సమాచారం.

నేడు విద్యుత్ నిలిపివేత

ప్రజాశక్తి - మైలవరం : పట్టణంలోని పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో విద్యుత్ మరమ్మత్తుల దృష్ట్యా మైలవరం టౌన్ ఫీడర్ విద్యుత్తును నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు.గ్రామంలోని తిరువూరు రోడ్డు, గవర్నమెంట్ హాస్పిటల్, సిద్ధిపేట, బస్టాండ్ ఏరియా, బందగర, రామకష్ణ కాలనీ,భవాని నగర్, ఎస్వీఎస్ నగర్, యాదవుల బజార్,మూడు బొమ్మల సెంటర్,కోట వెనక,మెయిన్ రోడ్డు,పోస్ట్ ఆఫీస్ రోడ్డు, మార్కెట్ రోడ్డు, శివాలయం వీధి, నూజివీడు రోడ్, విజయవాడ రోడ్, పొందుగల రోడ్, శివాజీ వీధి, బొగ్గులు పట్టి సెంటర్, పైప్రాంతాలలో ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

అమెజాన్ ప్రైమ్‌డేకు మంచి స్పందన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అమెజాన్ ప్రైమ్ డే కార్యక్రమానికి వినియోగదారుల వద్ద నుండి మంచి స్పందన లభించిందని సంస్థ ఇన్‌ఛార్జి కె.ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15, 16 తేదీలలో నిర్వహించిన అమెజాన్ ప్రైమ్‌డే ఆఫర్ల సందర్భంగా పెద్ద ఎత్తున విక్రయాలు జరిగాయన్నారు. ఈరెండు రోజులు అంత్యంత వేగవంతమైన డెలివరీస్‌ను అందించారన్నారు. టైర్1, టైర్2 నగరాలలో కూడా ఈసారి మంచి స్పందన లభించిందని అన్నారు. రానున్న కాలంలో ఇంకా పెద్ద ఎత్తున ప్రైమ్ డే ఆఫర్లను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈఏడాది 14 శాతం ఎక్కువగా ప్రైమ్ సభ్యులు షాపింగ్ చేశారని తెలిపారు.

రహదారులు అధ్వానం

అధ్వాన్నంగా ఉన్న నందిగామ-చందర్లపాడు వెళ్లే రహదారి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గంలో ప్రధాన రహదారులు అధ్వానంగా ఉన్నాయి. తారు లేచి పోయి గుంటలు పడటంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నందిగామ-చందర్లపాడు వెళ్లే రహదారి పూర్తిగా గుంటలు పడి అధ్వానంగా మారింది. ముప్పాళ్ల గ్రామంలో రోడ్డు పూర్తిగా పాడైంది. కాసరబాద, కొడవటికల్లు ఇసుక క్వారీల నుండి ఓవరు లోడుతో ఇసుక లారీలు తిరుగుతుండటంతో రోడ్లు పూర్తిగా ద్వంసం అయినాయి. కంచికచర్ల - పెద్దాపురం వెళ్లే ప్రధాన రహదారి అధ్వాన్నంగా మారింది. చెవిటికల్లు -మున్నలూరు రోడ్డు పూర్తిగా ద్వంసం అయింది. కొనాయపాలెం-పెద్దవరం వెళ్లే రహధారి పూర్తిగా ద్వంసం అయి పదేళ్ల అవుతున్నా నిధులు మంజూరు చేసిన దాఖలాలు లేవు. ముప్పాళ్ల-ఏటూరు రహదారి పూర్తిగా ధ్వంసమైంది. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులు కూడా పూర్తిగా ధ్వంసమయ్యాయి. చిన్నపాటి వర్షాలకు సైతం రహదారులు పూర్తిగా బురదమయం నడవటానికి సైతం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇసుక లారీలు తిరగటం వల్ల రోడ్లు పూర్తిగా పాడై రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. ఆటోలు, బస్సులు తిరగటానికి తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. ద్విచక్ర వాహనదారులు వెళ్లటానికి ఇబ్బందికరంగా మారింది. గర్భిణులు పురిటి నొప్పులతో ఆస్పత్రులకు ఆటోల్లో వస్తున్న సమయంలో తీవ్ర మనోవేదనలకు గురౌతున్నారు. చిన్న పిల్లలు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతన్నారు. కంచికచర్ల రహదారి మరమ్మత్తులకు ఒక ప్రజాప్రతినిధి స్వంత డబ్బులు ఇస్తే అధికారులు కాజేయటంతో సదరు ప్రజాప్రతినిధి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి నియోజకవర్గ ప్రజాప్రతి నిధుల వద్ద పంచాయతీ పెట్టినట్టు సమాచారం. నందిగామ నియోజకవర్గంలో రహదారులు అధ్వాన్నంగా ఉన్న ప్రజాప్రతి నిధులు, అధికారులు పట్టించుకోకుండా కాలయాపన చేస్తు న్నారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్ల అవుతున్నా ఒక్క రహదారికి కూడా నిధులు మంజూరు చేయకపోవటం ఆశ్చర్యంగా ఉంది. అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్లు అన్న పాలకలకు రోడ్ల అభివృద్ధి కనపడకపోవటం పట్ల పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా స్పందించి రహదారులు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వైసిపి నుండి జనసేనలోకి ముస్లిం మైనార్టీలు

ప్రజాశక్తి - వన్‌టౌన్

పశ్చిమ నియోజకవర్గంలో జనసేన పార్టీకి రోజురోజుకీ ఆదరణ పెరిగి గెలుపు దిశగా ముందుకు సాగుతుందని చెప్పడానికి ఈరోజు మైనార్టీ వర్గ నేతల చేరికలే నిదర్శనమని జనసేన నగర అధ్యక్షుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి పశ్చిమ జనసేనలోనికి 100 మంది ముస్లిం మైనారిటీలు మరియు ఇతరులు పశ్చిమ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ సమక్షంలో ఆదివారం పశ్చిమ జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

దుర్గగుడిలో ఆలరించిన కూచిపూడి నృత్యాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై ధర్మపథంలో భాగంగా ఆదివారం నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ధర్మపథం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా దుర్గగుడి మహామండపం ఆరవ అంతస్తులో గల వేదికపై కనకదుర్గ నృత్య మందిర్, విజయవాడకు చెందిన వై. అనూరాధ నృత్య కళాకారుల నేతృత్వంలో కూచిపూడి ప్రదర్శనలు జరిగాయి. తాండవ నృత్యకరీ, సంగీత సామ్రాజ్యం, ఇదిగో భద్రాద్రి, మాధవ పంచకం, సాంబశివాయ, అలరులు రురియగ, సువ్వి సువ్వి, కృష్ణం కలయసఖి, జతీస్వరం, జగదానంద కారక, జనుత శబ్దం, కరగం వంటి కూచిపూడి భక్తిగీతాలను సహస్ర, త్రిష, త్రిధార, తన్మయి, జానకి, కీర్తిప్రియ, ప్రణతి, కీర్తన, హర్షిత, దేవి, కావ్య, సమన్విత, ఉన్మేష, కనిష్క, జిష్ణు, హవిష చేసిన నృత్య ప్రదర్శనలు పలువురు భక్తులను అలరించారు.

బ్యాంకింగ్ రంగ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

రాష్ట్ర సదస్సులో అఖిల భారత కార్యదర్శి సురేష్ కుమార్ సంగతానీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : బ్యాంకింగ్ రంగ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కెనరా బ్యాంక్ వర్క్‌మెన్ ఎంప్లాయిస్ యూనియన్ (సీబీడబ్ల్యూఈయూ) ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ సురేష్ కుమార్ సంగ్తానీ డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సమావేశాల్లో బిల్లును ప్రవేశపెడితే యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్‌బియు) నిరవధిక సమ్మెకు దిగుతుందని హెచ్చరించారు. ఆదివారం విజయవాడలోని అమ్మ కల్యాణ మండపంలో జరిగిన యూనియన్ ఆంధ్రప్రదేశ్ కమిటీ 16వ రాష్ట్ర సదస్సులో సీబీడబ్ల్యూఈయూ జాతీయ నాయకుడు సురేష్ కుమార్ సంగతాని పాల్గొన్నారు. ఈ సమావేశానికి అన్ని జిల్లాల నుండి యూనియన్ నాయకులు, సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేశ్ కుమార్ సంగతానీ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకులను తగ్గించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని, అదే సమయంలో వాటిని ప్రైవేటీకరిం చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. 2024లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణను వ్యతిరేకించే పార్టీలకు ఓటు వేయాలని బ్యాంకు ఉద్యోగులం దరికీ ఆయన పిలుపునిచ్చారు.

సదస్సుకు హాజరైన బ్యాంక్ యూనియన్ల నాయకులు

కెనరా బ్యాంకుకు ఉద్యోగులే బలం: జీఎం రవివర్మ

కెనరా బ్యాంక్ విజయవాడ సర్కిల్ జనరల్ మేనేజర్ పి.రవివర్మ మాట్లాడుతూ 85,000 మంది బ్యాంకు ఉద్యోగులే బ్యాంకుకు బలమని ఉద్ఘాటించారు. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు రూ.3,500 కోట్ల లాభాలను ఆర్జిస్తోందని తెలిపారు. అలాగే బ్యాంకు ఏటా రూ.20.50 లక్షల కోట్ల వ్యాపారం చేస్తోంది. సదస్సుకు సీబీడబ్ల్యూఈయూ ఏపీ రాష్ట్ర కమిటీ చైర్మన్ సీ శ్రీనివాసులురెడ్డి అధ్యక్షత వహించగా సీబీడబ్ల్యూఈయూ ఉపాధ్యక్షుడు జేపీ శర్మ, రిసెప్షన్ కమిటీ చైర్మన్ వై పుష్కరేంద్రబాబు, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బొమ్మదేవర వడయవర్లు, కోశాధికారి టీ శ్రీనివాస్‌రాజు తదితర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై పలుచోట్ల ఆందోళనలు

వన్‌టౌన్‌లో...

రెడ్డిగూడెంలో...

సింగ్‌నగర్‌లో సంతకాల సేకరణ...

ప్రజాశక్తి-విజయవాడ : ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసి మానవత్వాన్ని మంటగలిపిన దారుణమైన మణిపూర్ సంఘటలను వ్యతిరేకిస్తూ విజయవాడలోని బీసెంట్ రోడ్డు ఎల్ఐసి ఆఫీసు నుంచి బీసెంట్ రోడ్డు మీదుగా లెనిన్ సెంటర్ వరకు సంగమం, అభ్యుదయ, లౌకిక, ప్రజాస్వామ్య సంస్థలు, సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రజాప్రదర్శన ఆదివారం జరిగింది. వందలాది మందితో జరిగిన ఈ ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. బ్యానర్లు, ఫ్లెక్సీలుచేబూని చేసిన ప్రదర్శన ఆలోచింప చేసింది. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా నిర్వహించిన ఈ ర్యాలీలో మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనగా, ముస్లీంమహిళలు సైతం ప్రదర్శనలో నడిచారు. జమాతేఇస్లామి వంటి సంస్థల నుంచి కూడా ఈ ప్రదర్శనకు మద్దతు లభించింది. మతోన్మాద బిజెపి గద్దె దిగితేనే దేశానికి రక్షణ, మణిపూర్ ఘటనలను నివారించడంలో ఘోరంగా మోడీ విఫలం, మణిపూర్ ప్రజలకు రక్షణ కల్పించాలని, మతసామరస్యం వర్ధిల్లాలని, మణిపూర్ మారణ కాండను నిలువరించాలని, బిజెపికి దేశ ప్రజలు బుద్ధిచెప్పాలని ప్రదర్శనలో చేసిన నినాదాలు హోరెత్తాయి. లెనిన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమానికి సంగమం నాయకులు బి.జమిందార్ అధ్యక్షత వహించారు. సంగమం నాయకులు శాంతిశ్రీ, సమన్విత నాయకులు, ప్రజాశక్తి బుక్ హౌస్‌మాజీ ఎడిటర్ కె.ఉషారాణి, ప్రముఖ న్యాయవాది బి శ్రీదేవి, సేఫ్ సంస్థ నాయకులు జ్యోత్స్న, ఐద్వా నాయకులు కె స్వరూపరాణి, కె సరోజ, పిఒడబ్ల్యు నాయకులు పద్మా, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు, జెవివి నాయకులు వెలగా శ్రీనివాసరావు, టాక్స్‌పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎంవి ఆంజనేయులు, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు జి విజయ్ ప్రకాష్, ఆయా సంఘాలకు చెందిన గోళ్లనారాయణరావు, దివికుమార్, అంజయ్య, యువి రామరాజు, తాజారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మణిపూర్ రాష్ట్రంలో గిరిజనులపై, మహిళలపై దాడులు, అత్యాచారాలకు పాల్పడుతున్న ముష్కరుల దిష్టిబొమ్మను సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం సిపిఎం మండల కార్యాలయం ఎదుట దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మద్ది రెడ్డి మాధవరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జంగా వెంకటరెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

విజయవాడ లెనిన్ సెంటర్‌లో ...

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : 58వ డివిజన్ ఆర్‌సిఎం చర్చి వద్ద సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి ఎస్ కె నిజాముద్దీన్, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిజాముద్దీన్ తో పాటు పిఎస్ఎన్ మూర్తి, యు దుర్గారావు, ఎస్ నాగిరెడ్డి, చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రైవేట్ స్వీపర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో భవానీపురం, వెంకటేశ్వర ఫౌండ్రి రోడ్డులోని హెచ్.బి కాలనీ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఈ.వి.నారాయణ, ఎస్. సుబ్బారెడ్డి. దేవ మాత.శిరీష కుమారి.తదితరులు పాల్గొన్నారు.

బీచ్‌లో సందర్శకుల సందడి

మౌలిక సదుపాయాలు పట్టని అధికారులు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మంగినపూడి బీచ్ వద్ద ఆదివారం సందర్శకులు సందడి చేశారు. చాలా కాలం తరువాత పెద్ద సంఖ్యలో పర్యాటకులను బీచ్ లో ఎంజాయ్ చేస్తూ కంటపడ్డారు. అయితే మంగినపుడి బీచ్, పొడవైన సముద్ర తీరం సందర్శకులకు మౌలిక సదుపాయాలు లేకుండా పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని స్థానికులు అంటున్నారు. బీచ్‌కు ప్రధాన పర్యాటక కేంద్రంగా అవతరించే అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ, దీనిని అభివద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి చర్యలకు నోచుకోలేదు. రాష్ట్ర పర్యాటక, యువజన శాఖ , కష్ణాజిల్లా ఇన్చార్జ్ మంత్రిగా ఆర్కే రోజా సెల్వమణి వ్యవహరిస్తున్నా మంగినపూడి బీచ్ అభివద్ధికి ఎటువంటి ప్రయత్నాలు చేయలేదని స్థానికులు అంటున్నారు. నిత్యం వందలాది మంది స్థానికులు, పర్యాటకులు బీచ్ సందర్శిస్తుండగా ఈ ప్రాంతంలో హోటల్, టాయిలెట్, అతిథి గహం, ఆటవిడుపు సౌకర్యాలు అందుబాటులో లేకపోవటంతో నిరుత్సాహప డుతున్నారు. స్నాక్స్, టీ కూడా దొరకని పరిస్థితి నెలకొని ఉంది. ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించడానికి బీచ్‌లో కనీస మౌలిక సదుపాయాలు అభివద్ధి చేయడానికి ప్రభుత్వానికి ఇదే సరైన సమయం. దీనిని ప్రసిద్ధ బీచ్ గా చేసే అవకాశమూ లేకపోలేదు. అందమైన బీచ్ కలిగి ఉన్నప్పటికీ, జిల్లాలోని తీరప్రాంతాలకు మౌలిక సదుపాయాలకు కొద్దిగా ప్రోత్సాహం, టూరిస్ట్ ఆపరేటర్లలో అవగాహన, ప్రచారంతో ఈ ప్రదేశం పర్యాటకులకు ఒక స్టాప్ ఓవర్‌గా మారుతుందని సందర్శ కులు అంటున్నారు. తగిన మౌలిక సదుపాయాలు లేకుండా, అద్భుతమైన బీచ్ ప్రేక్షకులను ఆకర్షించడానికి

సరిపోదని, ఆచరణీయ గమ్యస్థానంగా మారడానికి ఈ ప్రాంతానికి మితమైన వసతి, స్థిరమైన వ్యాపారాలు విశ్వసనీయ పర్యాటక సమాచారం అవసరం. జిల్లా కలెక్టర్ దష్టి సారించాలని బీచ్‌ను రాష్ట్ర పర్యాటక మ్యాప్‌లో హాలిడే హాట్‌స్పాట్‌గా తీర్చి దిద్దాలని పర్యాటకులు కోరుతున్నారు.

కౌన్సెలింగ్ ఇస్తున్న డిఎస్‌పి

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

- రౌడీషీటర్లకు బందర్ డిఎస్‌పి మాధవరెడ్డి హెచ్చరిక

ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ : శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా ఏ ఒక్కరు వ్యవహరించినా ఉపేక్షించేది ఉండదని బందరు డిఎస్పీ మాధవరెడ్డి అన్నారు. బందరు సబ్ డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు డిఎస్పీ ఆదివారం స్థానిక చిలకలపూడి పోలీసు స్టేషన్ ప్రాంగణంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, అల్లర్లు అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. చెడు నడత కలిగిన ప్రతి ఒక్కరిపై పోలీసుల నిఘా ఉంటుందని చెప్పారు. రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషనులలో సంతకాలు చేస్తూ ఉండాలని చెప్పారు. బయట ప్రాంతాలకు వెళ్లాలంటే సంబంధిత స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. రౌడీ షీట్లలో నమోదైన ప్రతి ఒక్కరి కదలికలపై సంబంధిత స్టేషన్ అధికారులు నిఘా ఉంచాలని సూచించారు. రౌడీ షీటర్ల కదలికలపై ఏమాత్రం అనుమానం కలిగిన వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇనకుదురుపేట, ఆర్ పేట, పెడన రూరల్ సిఐలు ఉమామహేశ్వర రావు, రవికుమార్, వీరయ్య గౌడ్, ఆయా స్టేషన్ల ఎస్సైలు పాల్గొన్నారు.

నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-గుడివాడ : మణిపూర్‌లో జరుగుతున్న ట్రైబల్ మైనారిటీల మీద దాడులను ఖండిస్తూ 24వ తేదిన పలు సంఘలతో రౌడ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తునట్లు దళిత ఐక్యవేదిక నాయకుడు పొంగులేటి జయరాజు తెలిపారు. ఆదివారం స్థానిక గుడ్‌మెన్‌పేటలోని ఐక్యవేదిక కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ సోమవారం ఉదయం 10గంటల 30 నిముషాలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో టీడీపీ, సిపిఐ, సిపియం, జనసేన, దళిత ఎస్‌సిలు క్రిస్టియన్, బీసీ సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సభకు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని, దళిత ఐక్యవేదిక నాయకులు దారం కరుణాకర్, కంచర్ల సుధాకర్, దారం ఉపేంద్ర, మరియబాబు, పాల్, శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు.

తెలుగు భాషాభ్యున్నతికి

రామారావు కృషి హర్షణీయం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం సాహితీ రంగం పెంచి పెద్ద చేసిన ఒక మహావక్షం నేలకొరిగిందని బందరు ఆర్టీసి డిపో మేనేజర్ టి పెద్దిరాజు వ్యాఖ్యానించారు. తెలుగు భాషాభ్యున్నతికి కొట్టి రామారావు పడిన తపన అనిర్వచనీయ మన్నారు. మచిలీపట్నం సాహిత్య, సాంస్కతిక సంస్థలు అధ్వర్యంలో సాహితీ తపస్వి ఆంధ్ర సారస్వత సమితి అధ్యక్షులు రామారావు సంతాప సభ ఆదివారం స్థానిక వివేకానంద మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర సారస్వతి సమితి ఉపాధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ సాహితీ రంగంలో రాలిపోయిన అమత పుష్పమని కొనియాడారు. మచిలీపట్నం సాహితీ రంగం అరుదైన రత్నాన్ని కోల్పోయిందని తెలిపారు. మంచితనం కనిపిస్తే జై కొట్టి ఆదరించగలవు, వంచకులని తెలిస్తే తొడ కొట్టి ఎదిరించగలవు, మంచి చెడుల మధ్య రాజీపడని మనస్తత్వం నీది, నమ్మిన సత్యానికి సర్వస్వం అమ్మగల పట్టుదల నీది అన్న జిసనారా రాసిన వాస్తవాన్ని ఉట్టంకించారు. ప్రముఖ వైద్యులు బి. ధన్వంతరి ఆచార్య మాట్లాడుతూ అనుకున్నది సాధించే వరకు వదలని వ్యక్తిత్వం గలవారని చెప్పారు. భావ తరంగిణి సంపాదకులు భవిష్య మాట్లాడుతూ ఇండియన్ కల్చరల్ అసోసియేషన్ కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ, సరదాగా నాటకాలలో వేషం ఇమ్మని అడిగే వారని గుర్తు

చేసుకున్నారు. తరతరాల బందరు చరిత్ర రచయిత మహమ్మద్ సిలార్ మాట్లాడుతూ ప్రజల మనసుల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారని, గుర్తుగా మచిలీపట్నం పురపాలక సంఘం ఒక వీధికి సాహితీ తపస్వి కొట్టి రామారావు వీధి అని నామకరణం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు సవరం వెంకటేశ్వరరావు, ప్రముఖ కవి ముదిగొండ శాస్త్రి, ఆంధ్ర సాహిత్య పరిషత్ అధ్యక్షులు కారుమూరి రాజేంద్రప్రసాద్, ఆంధ్ర సారస్వతి సమితి కార్యదర్శి కొల్లూరి రామ్మోహనరావు, విడియాల చక్రవర్తి, విద్యార్థి సహాయ సంస్థ ప్రధాన కార్యదర్శి అనుమకొండ వెంకటేశ్వరరావు, అప్పినేడి పోతురాజు ఎల్ఐసిలో పదవి విరమణ పొందిన రామనాథం కోటేశ్వరరావు, బి హెచ్ వి ఎల్ రాధాకష్ణమూర్తి, ఎం ఎస్ ఆర్ ఆంజనేయులు, గుడిపూడి రాధికారాణి తదితరులు పాల్గొన్నారు.

గుంతలు పడిన రోడ్డు

వేలేరు రోడ్డు గోతులమయం

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్ జంక్షన్) : గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు బాపులపాడు. మండలం వేలేరు జడ్పీ హైస్కూలు రహదారి పెద్దపెద్ద గుంతలు ఏర్పడి అధ్వాన్నంగా తయారైంది. నిత్యం పాఠశాల విద్యార్థులు ,రైతులు, గ్రామస్తులు రాకపోకలు సాగించే రహదారి పాడైపోవటం ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి గోతులు పూర్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కొండలమ్మ ఆలయానికి యాత్రికుల తాకిడి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వేమవరం గ్రామంలో వెంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. సుమారు 25 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పాల పొంగళ్ళు సమర్పించి వారి వారి మొక్కుబడులను తీర్చుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా దర్శనం చేసుకునేందుకు ఆలయ అధికారులు, ధర్మ కర్తల మండలి చైర్మన్ శేషం గోపి, ఏర్పాట్లు పరిశీలించారు.

మణిపూర్ నిందితులను కఠినంగా శిక్షించాలని ర్యాలీలు

ప్రజాశక్తి-చల్లపల్లి : మణిపూర్‌లో జరుగుతున్న దాడులను తక్షణమే ఆపాలని, మహిళలను వివస్త్రల్ని చేసి ఊరేగించిన నిందుతులను కఠినంగా శిక్షించాలని కోరుతూ చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ స్త్రీలను గౌరవించే భారత దేశంలో ముగ్గురు మహిళలను వివస్త్రల్ని చేసి ఉరేగించడంతో పాటు అత్యాచారం చేసి ఓ మహిళను చంపడం దారుణమన్నారు. మైనార్టీల పై దాడులకు పాల్పడి వారి ఇళ్లను తగులబెడుతూ హత్యలు చేయడం హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి మణిపూర్ లో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి శాంతిని నెలకొల్పేందుకు కషి చేయాలని, మహిళల పట్ల క్రూరంగా ప్రవర్తించిన నిందులను కఠినంగా శిక్షించాలని, మైనార్టీల రాజ్యాంగ హక్కులను కాపాడాలని, నినాదాలు చేయడంతో పాటు దాడుల్లో మతి చెందిన వారికి కొవ్వొత్తుల వెలిగించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నేతలు అడ్డాడ ప్రసాద్, కైతేపల్లి దాస్, దాసి హెూజి బాబు, దాసి బసవరాజు, ఉప్పాల సాంబశివ రావు, చిర్ల కిషోర్, మాతంగి నరసింహా రావు, అర్జునరావు, సురేష్, దాసి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** మణిపూర్‌లో ఆదివాసి మహిళ లను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను బహి రంగంగా కాల్చి వేయాలని డిమాండ్ చేస్తూ టిడిపి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అవనిగడ్డ ఎనిమిదో వార్డు లోని అంబేద్కర్ జగజీవన్ రామ్ విగ్రహాల ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. తొలుత అంబేద్కర్, జగజీవన్ రామ్ విగ్రహాలకు పూలదండలు వేసి నివాళు లర్పించారు. అనంతరం నిరసన తెలియ జేస్తూ టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మణిపూర్‌లో జరుగు తున్న దాడులను ఆపాలని, స్త్రీలను గౌరవించే భారతదేశంలో మహిళలను వివస్త్రలను చేసి నడిరోడ్డుపై ఊరేగించడం దారుణమన్నారు. మహిళ సోదరుడు తండ్రి అడ్డువస్తే వారిని కూడా చంపి వేయడం, ఆదివాసులపై మూకుమ్మడిగా దాడులకు పాల్పడి వారి ఇళ్ళను తగులు పెడుతూ హత్యలు చేయడం హేయమైన చర్యని విమర్శించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి మణిపూర్లో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి శాంతిని నెలకొల్పేందుకు కషి చేయాలని, మహిళల పట్ల అమా నుషంగా ప్రవర్తించిన నిందితులను కఠినంగా శిక్షించాలని, ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా నిందితులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బాబురావు, నలకుర్తి వెంకటరావు, పైడిపాముల బాబురావు, కొల్లూరి మోహన్, నలుపుర్తి చంద్రశేఖర్, కైతేపల్లి రవి, మునిపల్లి ఏలియా, నలుకుర్తి ప్రసాద్, చింత ఓం ప్రకాష్, అనపర్తి అంబేద్కర్, మునిపల్లి చింతయ్య, కైయితేపల్లి దానియేలు, మునిపల్లి రవి పాల్గొన్నారు.

చల్లపల్లిలో...

నేడు స్పందన రద్దు

ప్రజాశక్తి-విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లాలో సోమవారం జరగాల్సిన మండల, డివిజన్, జిల్లా స్థాయి కలెక్టరేట్ లో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24వ తేదీన గుంటూరు జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు పేదలందరికి ఇళ్ళు పథకంలో భాగంగా లబ్దిదారులకు శాంక్షన్ లెటర్స్ పంపిణీ కార్యక్రమానికి జిల్లా అధికారులకు విధులు కేటాయించినందున స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ డిల్లీరావు ఆ ప్రకటనలో కోరారు.

కార్మికులకు అండగా ఉంటాం

కార్మికులకు మద్దతు తెలుపుతున్న సిఐటియు నాయకులు దుర్గారావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రైల్వే స్టేషన్లో రక్షక్ కాంట్రాక్ట్ సంస్థ, పద్మావతి కాంట్రాక్టు సంస్థలు విధుల్లో ఆపిన కార్మికులు విజయం సాధించే వరకు పోరాడాలని, వారికి పూర్తిగా అండగా ఉంటామని ఆటో, మోటార్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కోశాధికారి కె. దుర్గారావు తెలిపారు. ఇటీవల విధులు నుండి తొలగించబడిన రైల్వే కాంటాక్ట్ కార్మికులు మస్టర్ పాయింట్ వద్ద ఆదివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు పాల్గొని మాట్లాడుతూ కార్మికులు చేస్తున్న పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తున్నామన్నారు. విజయం సాధించేవరకు పోరాటాన్ని కొనసాగించాలని పిలుపు నిచ్చారు. కార్మికుల ఐక్యత ముందు కాంట్రాక్టర్ కుట్రలు సాగవని తెలియజేశారు. పోరాడుతున్న వారికి తోటి కార్మికులకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే కాంట్రాక్ట్ వర్కర్క్ అండ్ ఎంప్లాయిస్ యూనియస్ (సీఐటీయూ) విజయవాడ నగర కార్యదర్శి ఈ.వి. నారాయణ మరియు కార్మికులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

ప్రజాశక్తి - భవానీపురం : 'మీ పద్ధతి మార్చుకొని జీవితం గడపాలని, లేదంటే తగు చర్యలు తీసుకుంటాం' అని భవానీ పురం సీఐ అబ్దుల్ సలాం రౌడీ షీటర్లను హెచ్చరిం చారు. ఆదివారం భవానీ పురం పోలీస్ స్టేషన్ ప్రాంగణం లో రౌడీషీటర్లకు సీఐ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్ల కదలికలపై పోలీసు నిఘా దగ్గరగా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని గమనించి ఒళ్లు దగ్గర పెట్టకొని తమ ప్రవర్తనను మార్చుకో వాలన్నారు. దందాలు, పంచాయతీలు మానుకోవాలన్నారు. ఇకపై ఏదైనా నేరం చేసినా, చేయించినా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వారం విధిగా పోలీసుస్టేషన్‌లో హాజరు వేయించుకోవడంతో పాటు అసాంఘిక శక్తులు, కార్యక్రమాలపై సమాచారం అందించాలన్నారు. లేనిపక్షంలో ఆయా ప్రాంతాల్లో జరిగే నేరాలకు అక్కడున్న రౌడీషీటర్లే నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజాజీవనానికి, శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే దండన తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రవీంద్ర బాబు, అనూష, లాలం ప్రసాద్, రామారావు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న భవానీపురం సిఐ సలాం, ఎస్ఐలు

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు

గన్నవరం : ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో పని చేస్తే ప్రజల్లో తగిన గుర్తింపు పొందుతారని ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు అట్లూరి రాజశేఖర్ అన్నారు. యూనియన్ సీనియర్ నాయకులు బడుగు గౌరీశంకర్ పోస్టల్ శాఖలో పనిచేస్తూ గతవారం పదవీవిరమణ చేసారు. ఆదివారం మండల పరిధిలోని అల్లాపురం గ్రామంలో గౌరీశంకర్ ను యూనియన్ నాయకులు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛము అందించి సన్మానించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ పోస్టల్ శాఖలో గౌరీశంకర్ 30 ఏళ్లకు పైగా నిబద్దతతో పనిచేశారని కొనియాడారు. చిక్కవరంలోను, విజయవాడలో పనిచేసిన ఆయన ఉన్నతాధికారుల మన్ననలు పొందారని గుర్తుచేశారు. జర్నలిస్టు యూనియన్ లో పలు పదవులు అలంకరించిన ఆయన జర్నలిస్టుల సమస్యల పైన ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని ప్రశంసించారు. ఆయన పోస్టల్ శాఖలో పదవీవిరమణ చేసినా ఏపీయూడబ్ల్యూజేలో ఉత్సాహంగా పని చేయాలని ఆకాంక్షించారు.

సిపిఎం విజయవాడ నగర కమిటీ సభ్యులుగా, సిఐటియు నేతగా, ఎస్‌డబ్ల్యుఎఫ్ ఉమ్మడి కృష్ణాజిల్లా కార్యదర్శిగా సుదీర్ఘకాలం పని చేసిన రాజమహేంద్రవరపు కోటేశ్వరరావు (ఆర్‌కె) సంస్మరణ సభ సిపిఎం విజయవాడ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం దుర్గాపురంలోని రజకవీధిలో జరిగింది. ముందుగా ఆర్‌కె చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభకు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ అధ్యక్షత వహించిన ఈ సభలో తొలుత సిపిఎం మాజీ రాజ్యసభ సభ్యులు పి.మధు మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, వి.ఉమామహేశ్వరరావు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు మాట్లాడారు.

సిహెచ్.బాబూరావు

మాట్లాడుతున్న సిహెచ్.నరసింగరావు

గంగాధర్

సాంబశివరావు

మాట్లాడుతున్న దోనేపూడి కాశీనాథ్

ముందుకు సాగని నాడు-నేడు

తరగతి గదులు చాలక అవస్థలు

ప్రజాశక్తి-నందిగామ : మండలంలో నాడు-నేడు పనులు రెండో దశ పనులు ముందుకు సాగటం లేదు. ఉన్నతాధికారులు సమీక్షించి పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీచేసినా పురోగతి లేదు. పలు చోట్ల అదనపు గదులు పూర్తి కాలేదు. గత ఏడాది పాఠశాల విలీన ప్రక్రియ కారణంగా విద్యార్థుల సంఖ్య పెరిగి తరగతి గదులు చాలక అవస్థలు పడుతున్నారు. ఈ సారైనా సమస్య పరిష్కారమవుతుందని ఆశించినా భంగపాటే ఎదురైంది. నందిగామ నియోజకవర్గంలో 120 ఎంపిపి, ఎంపియుపి, జిల్లా పరిషత్ పాఠశాలలు ఉన్నాయి. రూ.22.08 కోట్లు నిధులు విడుదలయ్యాయి. మండలంలో 23 పాఠశాలలకు రూ.3.05 కోట్లు, చందర్లపాడు మండలంలో 40 పాఠశాలలకు రూ.5.77 కోట్లు, వీరులపాడు మండలంలో 22 పాఠశాలలకు రూ.2.80 కోట్లు, కంచికచర్ల మండలంలో 35 పాఠశాలలకు రూ.10.46 కోట్లు విడుదలయ్యాయి. ఈ నిధులతో అదనపు గదులకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. కొన్ని చోట్ల పలు రకాలుగా పది రకాల ఉపకరణాలతో మౌలిక వసతుల సమకూర్చటం, రంగులు, తరగతి గదుల్లో టైల్స్, విద్యుద్దీకరణ, మరుగుదోడ్లు, తాగునీటి వసతి, బ్లాక్ బోర్డులు, బల్లలు, కుర్చీలు, వంట గదులు, గ్రీన్‌చాక్ బోర్డులు, స్మార్టు టివిలు తదితర సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది మూడు, నాలుడు, అయిదు తరగతులు విలీనం చేశారు. 1250 మంది విద్యార్థులు ఉన్నారు. హైస్కూలు ప్లస్ కావటంతో అదనపు ఇంటర్ తరగతులు నిర్వహిస్తున్నారు. రూ.1.20 కోట్ల వ్యయంతో పది అదనపు గదులు నిర్మించారు. ఇవి తుది దశకు చేరాయి. గదులకు తలుపులు, కిటికీలు, ఫ్లోరింగ్, ప్లాస్టిరింగ్ పనులు చేయిస్తున్నారు. రివ్వాలింగ్ ఫండ్ విడుదల చేయాలని కోరుతున్నారు. అదనపు గదులు అందుబాటులోకి వస్తే ఈ విద్యా సంవత్సరం తరగతులు జరుగుతాయి. నదిగామ మండలం మాగల్లు, లింగాలపాడు, అనాసాగరం, ఐతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం పూర్తి కాలేదు. 50 శాతం మాత్రమే అయినాయి. నాడు-నేడు డిఇఇ శేషగిరిరావు మాట్లాడుతూ నాడు-నేడు రెండో దశ పనులు వేగవంతం చేశామని చెప్పారు. రివ్వాలింగ్ ఫండ్ మంజూరు అయినాయని చెప్పారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - విజయవాడ : లయన్స్ క్లబ్ ఆఫ్ బెజవాడ మానవత నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మాజీ కార్పొరేటర్ కోసూరు శైలజ ఇంటి ఆవరణలో జరిగింది. క్లబ్ అధ్యక్షునిగా లయన్ కోసూరు సుబ్రహ్మణ్యం(మణి), కార్యదర్శిగా లయన్ కిలారు రవి వర్మ,కోశాధికారిగా లయన్ వీరంకి మోహన్‌రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ వైపిసి ప్రసాద్ హాజరై నూతన కార్యవర్గ సభ్యుల ప్రతిష్టాపన మహెూత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను గురించి వివరిస్తూ... లయన్స్ క్లబ్స్ లక్ష్యం అంధత్వ నిర్మూలన ద్వారా 4 కోట్లమందికి పైగా కంటి చూపు తెప్పించామని తెలిపారు. క్లబ్ నూతన అధ్యక్షులు లయన్ కొసూరు సుబ్రహ్మణ్యం(మణి) మాట్లాడుతూ విద్య,వైద్య సేవా కార్యక్రమాలు ఈ సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎటి చైర్మన్ లయన్ చెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ ఇంజనీర్ వేమూరి సత్య నారాయణ, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ లయన్ కొల్లి నాగ వెంకట రామకష్ణ ప్రసాద్,రీజియన్ చైర్ పర్సన్ లయన్ పి.త్రిమూర్తి రాజు,జోన్ చైర్ పర్సన్ లయన్ అన్నే కుసుమ పాల్గొన్నారు. నూతన కమిటీకి నేతలు అభినందనలు తెలిపారు.

నూతన కమిటీని అభినందిస్తున్న దృశ్యం

ఠాగూర్ గ్రంథాలయంలో అంతరిక్ష వార

ప్రజాశక్తి - విజయవాడ : స్థానిక ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో సరస్వతీ సామ్రాజ్యం అధ్యక్షతన ఆదివారం అంతరిక్ష వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అయ్యంకి మురళీ కష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి అంతరిక్ష రంగంలో భారతదేశ విజయాలు, ప్రయోగాలు, స్పేస్ షిప్ మొదలగు వాటి గురించి వివరించారు. ఇటీవల భారత్ ప్రయోగించిన చంద్రయాన్ 3 విజయవంతం అవ్వటం మనం అంత గర్వించదగ్గ విషయం అని పేర్కొన్నారు. చంద్రయాన్ -3, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ చేపట్టిన చంద్ర యాత్ర భారత చంద్రయాన్ కార్యక్రమంలో ఇది మూడవదని అన్నారు. చంద్రయాన్-2 లో లాగానే ఇందులో కూడా ఒక రోవరు, ఒక ల్యాండరూ ఉన్నాయి. కానీ ఇందులో ఆర్బిటరు లేదు. దాని ప్రొపల్షను మాడ్యూలే రిలే ఉపగ్రహం లాగా పనిచేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లితండ్రులు, గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి, సిబ్బంది వై.ధనలక్ష్మి, పాల్గొన్నారు.

వివరిస్తున్న మురళీకృష్ణ...

దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చిన యాత్రికులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనానికి ఆదివారం సందర్భంగా భక్తులు విశేషంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నిత్య ఆర్జిత సేవలైన శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవావరణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం, ఇతర సేవల్లో కూడా భక్తులు విశేషంగా పాల్గొని, శ్రీ అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్నారు. ఆ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

అన్నదానానికి విరాళాలు

దుర్గమ్మ ఆలయంలో ప్రతిరోజూ జరిగే నిత్యాన్నదానం పథకానికి పలువురు భక్తులు ఆదివారం విరాళాలు అందజేశారు. రాధాదేవి అపార్ట్మెంట్స్, రామంతపూర్, హైదరాబాద్‌కి చెందిన దాత అన్నం మల్లేశ్వరరావు, ఝాన్సీలక్ష్మి రూ.1,00,000 చెక్కు, అలాగే సీతమ్మదార, విశాఖపట్నంకి చెందిన దాత ఎం.రమణ, ఎస్.వి.విజయశ్రీ రూ.2,40,000ల చెక్కును ఎస్ స్నిగ్ధ పేరు మీద అన్నదానం జరిపేందుకు గానూ ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబుని ఆదివారం కలిసి దేవస్థానానికి చెక్కు రూపంలో విరాళంగా అందజేశారు. ఆలయ అధికారులు దాతలకు అమ్మవారి దర్శనం కల్పించిన అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేయగా చైర్మన్ వారికి అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందజేశారు.

మహాశక్తితో మహిళలను చైతన్యం చేస్తాం : కొల్లు

మచిలీపట్నంలో (కలెక్టరేట్)...

గుడ్లవల్లేరులో...

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మహాశక్తి కార్యక్రమం ద్వారా బందరులో ప్రతి ఇంటి తలుపు తట్టి సమస్యలు తెలుసుకుం టామని మాజీమంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాశక్తి చైతన్య రథం కు జెండా ఊపి మహాశక్తి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు. జగన్ పాలనతో విసిగిపోయి... మా బతుకులు ఇంతే అనే నిరసలో ఉన్న ప్రజల జీవితాల్లో చంద్రబాబు గారి మనిఫెస్టోతో వెలుగులు నింపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ అధ్యక్షురాలు లంకిశెట్టి నీరజ, మహిళ కార్పొరేటర్లు సమతా కీర్తి, దేవరపల్లి అనిత, సర్పంచ్ గట్టే సుశీల మని, మహిళ ప్రధాన కార్యదర్శి, విజయలక్ష్మి, పట్టణ మహిళా అధ్యక్షురాలు నలిగిలి వసంత పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి రావి వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు మండలం లోని వడ్లమన్నాడ గ్రామంలో మహాశక్తి కార్యక్రమం లో టీడీపీ మినీ మేనిఫెస్టో వివరిస్తూ ప్రచారం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షరాలు తూము పద్మజ,గుడ్లవల్లేరు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు తెల్లాకుల నాగలక్ష్మి టీడీపీ అంగన్వాడీ నియోజకవర్గ అధ్యక్షురాలు కొల్లి రమ్య, గుడివాడ టౌన్ అధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి,, మరీదు నాగలక్ష్మి,వేమూరి సుజాత, బొర్రా శాంతి, యలమంచిలి సుష్మ, కాటూరి గంగభవాని పాల్గొన్నారు..

సమాజహితం కోసం పనిచేయడం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్ జంక్షన్)

హనుమాన్ జంక్షన్ వేలేరు అడ్డరోడ్డు వంగల బాలాజీ కల్యాణ మండపంలో మమత పందిరి ఫేస్ బుక్ గ్రూపు సభ్యుల 2వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ అతిథిగా తపన ఫౌండేషన్ ఛైర్మన్ సత్యనారాయణ చౌదరి ,గన్నవరం సిడిపివో వెంకటలక్ష్మి , విజయవాడ ఎంపిడివో కొడాలి అనురాధ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి గ్రూపు సభ్యులు తరలివచ్చి కార్యక్రమంలో ఉత్సాహంగా. పాల్గొన్నారు. అనూష యడ్లపాటి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. అంగన్వాడీ కేంద్రానికి చెందిన 15 మంది పేద గర్భిణీలకు శాస్త్రోక్తంగా శ్రీమంతం నిర్వహించారు. అనంతరం విచ్చేసిన ముఖ్య అతిధులు గ్రూపు సభ్యులు, పలువురు జర్నలిస్టుల ఘనంగా సత్కరించారు. అందులో భాగంగా పేద గర్భిణీలు శ్రీమంతం చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రూపు అడ్మిన్లు సంగీత, పద్మజ, బేరా విజయ, సుహాసిని, సుజాత, లక్ష్మీకుమారి, బొచ్చా శేఖర్ , సాంబశివ రాయల్, వడ్డి వాసవి, కుసమకుమారి పాల్గొన్నారు



టిడిపిలో చేరిక

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణం కాకాని నగర్ మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో ఆదివారం వైసీపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి సైదా ని తెదేపా నేతలతో కలిసి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆహ్వానించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ మైనారిటీల ద్రోహి జగన్ అని, అధికారం చేపట్టగానే మైనారిటీల హక్కులను కాల రాశారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ బ్రిడ్జి వెంటనే నిర్మించాలి

మాట్లాడుతున్న సిహెచ్ బాబురావు

ప్రజాశక్తి-సింగ్‌నగర్ : వాంబే కాలనీ నుండి దేవి నగర్ వైపుకు వెళ్లే రైల్వే ట్రాక్‌పై అండర్ గ్రౌండ్ బ్రిడ్జి వెంటనే నిర్మించాలని వాంబే కాలనీ కళ్యాణ మండపం వద్ద స్థానికులతో సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో పౌర సంక్షేమ సంఘాల రాష్ట్ర కన్వీనర్ సి. హెచ్ బాబురావు పాల్గొని మాట్లాడుతూ వాంబే కాలనీలో అనేక సమస్యలు పరిష్కారం కోసం గతంలో అనేక పోరాటాలు చేసి సమస్యలు పరిష్కరించుకు న్నామన్నారు. నేడు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం వాంబే కాలనీ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, కావున అందరూ క్యమత్యంతో సమస్యల పరిష్కారానికై కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘాల సెంట్రల్ సిటీ నాయకులు బి.రమణారావు, సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షుల కె. దుర్గారావు, స్థానిక ప్రజా సంఘాల నాయకులు ఎస్.కె పీరు సాహెబ్, సి. హెచ్ శ్రీనివాస్, కె. ఓంకార్, జె. కళ్యాణ్ కుమార్, మహిళా సంఘం నాయకులు రజిని వాంబే కాలనీ అభివద్ధి కమిటీ నాయకులు ఎన్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 12. మందితో కమిటీ ఏర్పడింది.

మురాల రాజేష్ సంస్మరణ సభ దృశ్యమాలిక

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మురాల రాజేష్ సంస్మరణ సభ కృష్ణాజిల్లా గుడివాడ కొత్త మున్సిపల్ కార్యాలయం రోడ్డులో ఆదివారం జరిగింది. సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వి.వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని రాజేష్ అందిం చిన సేవలను కొనియాడారు. రాజేష్ తల్లి మరియమ్మకు రూ. 2.50 లక్షల నగదును అందించారు.


మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు

సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు

మాట్లాడుతున్న ఆర్.రఘు

మాట్లాడుతున్న హరిబాబు

రాజేష్ తల్లి మరియమ్మకు చెక్కు అందిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న కృష్ణా జిల్లా సిపిఎం కార్యదర్శి వై.నరసింహారావు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్‌సిపి రెడ్డి

మాట్లాడుతున్న ఏలూరు జిల్లా సిపిఎం కార్యదర్శి రవి

మాట్లాడుతున్న కోట కళ్యాణ్

పూలమాల వేస్తున్న వి.వెంకటేశ్వర్లు

పాటలు పాడుతున్న ప్రజానాట్యమండలి కళాకారులు

కార్యక్రమానికి హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

మొదటిపేజీ తరువాయి

సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు

సంబంధించి రిపోర్టులు రావాలి. ప్రయివేటు ఆసుపత్రులకు ప్రత్యేక కోడ్ ఇచ్చాం. ఈ ఆసుపత్రులకు వచ్చే జ్వరాలకు సంబంధించిన కేసుల వివరాలను సేకరిస్తున్నాం. ఈ వివరాలన్నిటిని ఇంటిగ్రేటెడ్ హెల్త్ ప్లాట్ ఫాం(ఐహెచ్ఐపి)లో నమోదు చేస్తున్నాం. జిల్లాలో ఈ ఏడాది 35 డెంగీ కేసులు గుర్తించాం. అర్బన్ ప్రాంతంలోనే ఎక్కువగా కేసులు నమోదయ్యాయి. 12 కేసులు మచిలీపట్నంలో, పెడన 4, మరికొన్ని తాడిగడప, గుడివాడ, ఉయ్యూరు తదితర ప్రాంతాల్లో నమోదయ్యాయి. వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత, తాగునీటి సరఫరాలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్థానిక సంస్థలకు ముందస్తుగానే తెలియజేస్తున్నాం. గన్నవరం మండలం తెంపల్లిలో గత ఏడాది డయేరియా వ్యాధి ప్రబలింది. ఈ ఏడాది ఆ గ్రామంలో సరఫరా అలవుతున్న తాగునీటి శ్యాంపిల్స్‌ను ముందుగానే ల్యాబ్‌లకు పంపాం. తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించాం.

ప్రశ్న: వ్యాధులు ప్రబలకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

జవాబు: వర్షాకాలంలో జ్వరం, జలుబు, డయేరియా, వైరల్ ఫీవర్లు వస్తుంటాయి. ప్రజలు జాగ్రత్తలు పాటించాలి. కాచి చల్లార్చిన శుభ్రమైన నీరు తాగాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటి పరిసర ప్రాంతాల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి. నివాస ప్రాంతాల్లో దోమల లార్వాలు ఉండకుండా చూడాలి. ఫ్రైడే డ్రైడేగా పాటించాలి. తద్వారా వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చు.

ప్రశ్న: పిహెచ్‌సిల్లో మందులు అందుబాటులో ఉన్నాయా?

జవాబు: పిహెచ్‌సిల్లో 205 రకాల మందులు అందుబాటులో ఉంటున్నాయి. పిహెచ్‌సిలకు సరఫరా అయిన మందులు, పంపిణీ అయిన మందుల వివరాలన్నీ ఎప్పటికప్పుడు స్టాక్ యాప్‌లో నమోదవుతాయి. డిమాండ్ యాప్‌లో తెలుస్తుంది. దీనికి అనుగుణంగానే ఆయా పిహెచ్‌సిలకు మందులు సరఫరా జరుగుతోంది.

ప్రశ్న: పాముకాటుకు అవసరమైన ఇంజక్షన్‌లు అందుబాటులో ఉన్నాయా?

జవాబు: వ్యవసాయ సీజన్‌లో ఎక్కువగా పాముకాట్ల బెడద ఎక్కువుగా ఉంటోందని గుర్తించాం. 50 పిహెచ్‌సిల్లోనూ యాంటి స్నేక్ వీరం ఇంజక్షన్‌లు అందుబాటులో ఉంచాం. అప్రమత్తంగా ఉండాలని పిహెచ్‌సి వైద్యులకు, సిబ్బందికి సూచించాం. రాత్రి సమయాల్లో సైతం పాముకాటుకు గురైన వారికి ప్రాథమిక వైద్యం అందించేందుకు స్టాఫ్ నర్సులకు డ్యూటీలు వేశాం.

ప్రశ్న: రక్తహీనత నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: రక్తహీనత నివారణకు బాలింతలు, గర్భిణీలు, చిన్న పిల్లలకు ఐరన్ మాత్రలు ఇవ్వడంతో పాటు ఐసిడిఎస్ ద్వారా పోషకాహారాన్ని ప్రభుత్వం అందిస్తోంది.

ప్రశ్న: పిహెచ్‌సిల్లో రెండో డాక్టర్ నియామకాలు పూర్తయ్యాయా?

జవాబు: గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వం ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చింది. పిహెచ్‌సిల్లో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. పేషెంట్‌కు, సేవలను అందించే డాక్టర్లకు అవసరమైన మౌలిక వసతులు సమకూర్చింది. ఒక్కో పిహెచ్‌సిలో ఇద్దరు డాక్టర్లను ప్రభుత్వం నియమించింది. జిల్లాలోని 50 పిహెచ్‌సిల్లో 118 మంది డాక్టర్లు అందుబాటులో ఉన్నారు. విలేజ్ క్లీనిక్‌లలో 357 మంది మిడ్ లెవెల్ సర్వీసు ప్రొవైడర్స్‌ను నియమించింది. అవసరమైన వారికి ఈ క్లీనిక్‌లలో టెలీ మెడిసిన్ సౌకర్యాన్ని కల్పిస్తారు. మెడికల్ హబ్‌కు కనెక్టు అయి స్పెషలైజేషన్ వైద్య సేవలు అందుకునే వెసులుబాటు కల్పించారు. పిహెచ్‌సిల్లో 65 రకాలు, సబ్ సెంటర్లలో 14 రకాల లాబ్ టెస్టులు చేస్తున్నారు.

ప్రజా ఉద్యమాలతో ఆర్‌కె మమేకం

నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఆర్‌టిసిలో అనేక ఒత్తిడులు, కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఆర్‌కె ఎక్కడా వెనుకంజ వేయలేదని, ప్రజాసేవ తత్పరతతో ప్రజాసమస్యలపై పోరాడారని పేర్కొన్నారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు మాట్లాడుతూ ఎప్పుడూ నవ్వుతూ కనిపించే కోటేశ్వరరావు అనేక కష్టనష్టాలను ఎదుర్కొని ఎర్రజెండా నీడలో దశాబ్దాల పాటు పని చేశారన్నారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర తనాయకులు గంగాధర్, ఆర్‌కె మేనల్లుడు సాంబశివరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నాయకులు మల్లంపల్లి శివ, ఆర్‌కె కుమారుడు ఆర్ మల్లేశ్వరరావు (మల్లి) తదితరులు పాల్గొన్నారు.

చేపల వినియోగం పెంచేందుకే ఫిష్ ఆంధ్ర : కలెక్టర్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : మత్స్య శాఖ ఆధ్వర్యంలో భూమి ఆర్గానిక్స్ ప్రాన్ ఫార్మర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త సహకారంతో ఆదివారం స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద 2కె రన్ ఆర్గానిక్ వాక్‌థాన్‌ను జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆహార అలవాట్లలో చేపల వినియోగాన్ని పెంచే విధంగా, రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న మత్స్య సంపదలో మన రాష్ట్ర తలసరి వినియోగం 8 కేజిల నుండి 25 కేజీల వరకు పెంచాలన్న ఉద్దేశంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి "ఫిష్ ఆంధ్ర" పథకం ద్వారా ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం, రాష్ట్ర ప్రభుత్వం ఫిష్ ఆంధ్ర-ఫిట్ ఆంధ్ర పేరుతో ఫిష్ విక్రయ కేంద్రాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఫిష్ ఆంధ్ర విక్రయకేంద్రాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేపలు అందుబాటులోకి తీసుకురావడానికి మినిఫిష్ ఆంధ్ర షాపులు, 10 లక్షల యూనిట్ ఖరీదు గల ఫిష్ కియోస్కులు, డెలీషియన్, ఫిష్ ఆంధ్ర సూపర్ పేరుతో రెస్టారెంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు అన్ని సదుపాయాలతో మత్స్య విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఆక్వా ఉత్పత్తుల వినియోగాన్ని పెంచి ప్రజలకు అధిక పోషక విలువలుతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో అందించాలని వాటిని లైవ్ ఫిష్ లు గాను, తాజా చేపల ఉత్పతులను,రుచికరంగా తయారుచేసి ప్రజలకు అందుబాటులో ఉంచడం ద్వారా చేపల ఆహార వినియోగం పెరుగుతుందన్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో చేపలను వెజిటేరియన్ గానే భావిస్తారని, మాంసం గుడ్లు లాగే ఎన్నో రకాల పోషక విలువలు కలిగిన చేపలను ఆహారంగా ప్రతి ఒక్కరు తీసుకోవచ్చునన్నారు. సరికొత్త రుచులతో చేపల ఆహారాన్ని పరిచయం చేయడానికి "సి ఫుడ్ ఫెస్టివల్ ను ఈనెల 28, 29, 30" తేదిలలో మత్స్య శాఖ, భూమి ఆర్గానిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని ఏ కన్వెన్షన్ హాలు, లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రతి ఒక్కరూ సందర్శించి, చేపలతో వివిధ రకాల వంటకాలపై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఢిల్లీ రావు కోరారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద ప్రారంభమైన 2కె మారతాన్ రన్ ఫిష్ ఆంధ్ర- ఫిట్ ఆంధ్ర, చేపలు తినండి ఆరోగ్యంగా ఉండండి అంటూ స్లోగన్లతో బందరు రోడ్డు మీదుగా ఏ కన్వెన్షన్ కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో భూమి ఆర్గానిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ రఘురాం, ప్రాన్ ఫార్మర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు వి. లక్ష్మీ కుమార్ రాజు, ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్లు వి. వెంకటేశ్వరరావు, హీరా నాయక్, డిప్యూటీ డైరెక్టర్ ఏ నాగరాజా, ఎడిషనల్ డైరెక్టర్ అంజలి ఉన్నారు.

రాజేష్ ఆశయ సాధనకు భూ పోరాటాలు

ఆక్రమించిన విషయంలో రెండు పార్టీల వైఖరి ఒకటిగానే ఉందన్నారు. సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం ఈ ప్రాంతంలో పేదల భూములు ఆక్రమించిన భూ స్వాములకు వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేస్తాయన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పంపిన సందేశాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు చదివి వినిపించారు. రాజేష్ కుటుంబానికి సిపిఎం అండగా నిలుస్తుందని సందేశంలో తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ తల్లి మరియమ్మకు సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రూ.2.50 లక్షల చెక్కును అందించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పేద ప్రజలకు అండగా అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి రాజేష్ చరిత్ర సృష్టించారన్నారు. పోరాటాల ద్వారానే ఇలపర్రులో పేదలు భూములు స్వాధీనం చేసుకున్నారన్నారు. గుడివాడ డివిజన్‌లో పేదలకు పంపిణీ అయిన 25 వేల ఎకరాల భూములను పెద్దలు ఆక్రమించారని తెలిపారు. భూస్వాముల ఆటలను పెద్ద ఎత్తున భూ పోరాటాలను నిర్వహించి ఆ వీరుడి ఆశయ సాధనను ముందుకు తీసుకెళతామన్నారు. ఆగస్టు నెలలో భూ పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. హరిబాబు మాట్లాడుతూ ఏపీ కౌలు రైతు సంఘం రాజేష్ కుటుంబానికి అండగా నిలుస్తుందన్నారు. రాజేష్ నిర్వహించిన భూపోరాటాలను చేయిచేయి కలిపి పోరాటాలను ముందుకు తీసుకెళదామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రఘు మాట్లాడుతూ జిల్లాలో 29 ప్రాంతాలకు భూ పోరాటాలను రాజేష్ విస్తరించారన్నారు. రాజేష్ మరణించడంతో భూముల కోసం పోరాటాలు నిర్వహిస్తున్న పేదలపై భూ స్వాములు, ప్రభుత్వ అధికారులు ఒత్తిడి పెంచారన్నారు. అంకన్నగూడెం పేదలను ఎస్పీ తన కార్యాలయానికి పిలిచి భూముల కోసం చేస్తున్న ఉద్యమాన్ని విరమించాలని సూచించడం ఇందుకు నిదర్శనమన్నారు. ఒప్పుకోకపోతే అరెస్టులు చేస్తామని గ్రామస్తులను బెదిరించారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం భూస్వాముల ఆటలను సాగనివ్వదన్నారు. రాజేష్ స్ఫూర్తితో పేదలకు భూములు దక్కేవరకు పోరాటాలను సాగిస్తామన్నారు. సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ రవి మాట్లాడుతూ రాజేష్ ఏలూరు జిల్లాలోని పలు గ్రామాల్లో భూ పోరాటాలు నిర్వహించారని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కోట కల్యాణ్ మాట్లాడుతూ రాజేష్‌తో కలిసి ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ కార్మికుల సమస్యలపైన, భూ సమస్యలపైన జరిగిన పోరాటాల్లో పాల్గొన్నట్లు తెలిపారు. సముద్రతీర బంజర్లు, ఓడరేవుకు భూ సేకరణ సందర్భాల్లో రాజేష్‌తో కలపి పోరాటాలను నిర్వహించినట్లు చెప్పారు. ఎస్సీ నాయకులు పొంగులేటి జయరాజ్ మాట్లాడుతూ పేదలకు అండగా నిలబడి అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఎం అన్నారు. భూ పోరాటాలకు నాయకత్వం వహించిన రాజేష్ చిన్న వయస్సులోనే మరణించడం విచారకరమన్నారు. కుటుంబానికి సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం ప్రకాషరావు, ఉపాధ్యక్షులు కె.మేరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు శంకుస్థాపన

తీర్పులు ఇళ్ల నిర్మాణానికి ఆటంకం కావని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈమేరకు ఇప్పటికే మంగళగిరి మండలం కష్టాయ పాలెంలో నిర్మించిన నమూనా గృహాలను ఆయన పరిశీలించారు. వీటిని సోమవారం సిఎం జగన్ కూడా పరిశీలిస్తారు. ఒక్కొ ఇంటికి రూ.2.11 లక్షలు కేటాయించారు. రాజధానిలో పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడంపై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వ్యవహరిస్తోంది. రాజధానిలో టిడిపి హయంలో జనాభా ఏమాత్రం పెరగలేదని తమ హయంలో ఎన్నివేల మంది కొత్త కుటుంబాలు వచ్చాయో తద్వారా సంపద ఎంతపెరిగిందో చూపించేందుకు వైసిపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. వాస్తవంగా ఈనెల 8న శంకుస్థాపన చేయాల్సి ఉన్నా కేంద్రం ఇళ్ల నిర్మాణానికి నిధులు ఇచ్చేందుకు వెనుకంజ వేసినట్టు వార్తలు వచ్చాయి. దీంతో 8వ తేదీన శంకుస్థాపన వాయిదాపడింది. ఇళ్ల నిర్మాణంపై రైతులు కోర్టును ఆశ్రయించగా గత 15 రోజుల్లో ఎటువంటి స్టే ఉత్తర్వులు రాకపోవడంతో ఇళ్ల నిర్మాణంపై ప్రభుత్వం వేగం పెంచింది. ఈమేరకు సిఎం జగన్ సోమవారం కృష్ణాయపాలెం, వెంకటపాలెంలో లబ్ధిదారులకు ఇళ్లనిర్మాణ అనుమతి పత్రాలు అందించనున్నారు. తొలుత కృష్ణాయపాలెంలో ఇళ్ల నిర్మాణం కు శంకుస్థాపన చేసి అనంతరం ఇప్పటికే నిర్మించిన నమూనా గృహాలను పరిశీలిస్తారు. తరువాత తుళ్లూరు మండలం వెంకటపాలెంలో నిర్వహించే బహిరంగసభలో ఆయన పాల్గొంటారు. సిఎం ఏర్పాట్లను ఆదివారం రాష్ట్ర మంత్రులు ఆదిమూలపు సురేష్, విడుదల రజిని, జోగి రమేష్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగం సురేష్, సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, శాసనమండలి సభ్యులు తలశిల రఘురాం, రాష్ట్ర గృహనిర్మాణశాఖ మేనేజింగ్ డైరక్టర్ లక్ష్మీషా, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ పరిశీలించారు. మంగళగిరి మండలం లోని కష్ణాయపాలెం లే అవుట్ 3 లో ఇళ్ళ శంకుస్థాపన, ముఖ్యమంత్రి అవిష్కరించనున్న పైలాన్, లే అవుట్ లో నిర్మించనున్న సామాజిక మౌలిక సౌకర్యాల భవనాల శంకుస్థాపన శిలఫలకం, మోడల్ హౌస్, ఇంటి నిర్మాణాలకు భూమి పూజ చేసే ప్లాట్, మొక్కలు నాటే కార్యక్రమానికి సంబంధించి ట్యాంక్ బండ్ , హెలిప్యాడ్ వద్ద ఏర్పాటు పనులను వారు పరిశీలించి అధికారులతో చర్చించారు. సీఆర్డీఏ పరిధిలోని దాదాపు 35,000 వరకు ఇళ్ళు షేర్ వాల్ టెక్నాలజీతోనే నిర్మించటం జరుగుతుదన్నారు. ప్రతి ఇంటికి నీరు, విద్యుత్ సౌకర్యంతో పాటు, పూర్తి స్థాయిలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేసి గేటడ్ కమ్యూనిటీలుగా లే అవుట్ లను ఆరునెలలో తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. సీఆర్డీఏ పరిధిలో పేదలు నివశించటానికి వీలు లేదని ఎందరు ఎన్ని అడ్డంకులు సష్టించిన బలమైన సంకల్పంతో పనిచేస్తున్నామని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు.

In the Court of the I Addl. Senior Civil Judge, Vijayawada

E.P. No. 38/2016 in **O.S. No. 25/2014**

Between:

Gutta Gayatri Devi ...D.Hr

AND

Kancharla Venkata Murali Krishna ...J.Dr

The below schedule mentioned property belongs to J.Dr. will be conducted an Open Public Acution **on 29-08-2023 in between 10.30 AM to 5.00 PM** before the Hon'ble Court for recovery of E.P. Amount. Interested Perons may be participated in the open public auction.

SCHEDULE

Krishna District, Vijayawada East District Registrar, Vijayawada Municipal Corporation area, Vijayawada, Governorpet, Durgaiah Street, Municipal Ward No.23, Revenue Ward No.9, Block No.10, S.T.S. No. 398, Old Assesment No. 20408, New Assesment No. 181371 with Door No. 27-19-8.

1st Item : Site particulars:

EAST: Property of Surapaneni Chandramouli - 79.3 ft., **SOUTH:** Property of Telaprolu Rupesh Gupta - 72.3 ft. **WEST:** Municipal road named with Durgaiah veedhi - 79.3 ft. **NORTH:** Property of Chidella Geetha Ratnam - 72.3 ft.

Within these boundaries, 1/5th undivided share i.e. an extent of 127.2.0 Sq.yards out of 636.0.0 sq.yards of joint site.

2nd Item : 4th Floor of the Complex particulars:

EAST: Open to sky. **SOUTH:** Some part of staircase and some part of open sky. **WEST:** Some part of lift and some part of open to sky. **NORTH:** Open to sky.

Within these boundaries 4,250 Sq.ft. of incompleted construction of total 4th floor, 250 Sq.ft. of common area, 720 Sq.ft of parking area, etc. The entire first item consisting cellor, ground, first, second, third and fourth floors.

D.Hr's Value is Rs. 15,00,000/-

Amin's Value is Rs. 1,00,00,000/-

G.GAYATRI DEVI

Eluru — Advocate, Eluru

Date: 20-07-2023 — Cell: 9440502358

అక్రమ చెరువుల కోసమే బ్లాక్‌మెయిల్ : కొల్లు

మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కొల్లేరు నిషేదిత భూముల్లో, కైకలూరులో పేర్ని నాని అక్రమ చెరువుల కోసమే ఏలూరు జిల్లా కలెక్టర్ ను బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని మాజీమంత్రి,టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర విమర్శించారు. ఆదివారం స్థానిక నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో రవీంద్ర మాట్లాడుతూ పేర్ని నాని కొల్లేరు నిషేదిత భూముల్లో, కైకలూరులో తవ్వుతున్న అక్రమ చెరువులకు అడ్డు రాకుండా ఉండేందుకే ఏలూరు జిల్లా కలెక్టర్ ను జడ్పీ మీటింగ్ ద్వారా బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని విమర్శించారు. ఓట్లు వేసిన బందరు ప్రజలకోసం సీఎం ఇంటిముందు ఎందుకు ధర్నా చేయడు అని ప్రశ్నించారు.బందరులో నిర్మించిన జిం3 ఇళ్లకోసం సిఎం ఇంటి ముందు ధర్నా చేస్తే తాము హర్షిస్తాం అన్నారు.బందరులో పేర్ని కొడుకు రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరించడం కనిపించలేదా ? కలెక్టర్ మీద మీరు పిర్యాదు చేస్తున్నారు... ప్రజలు మీమీద పిర్యాదు చేస్తన్న విషయం కనిపించడం లేదా అని ప్రశ్నించారు. గడచిన నాలుగున్నారా సంవత్సరాలుగా పేర్ని నాని ఎన్నిసార్లు బందరులో పర్యటించారు, ఎన్ని సమస్యలు పరిష్కరించారో చెప్పాలన్నారు. పవన్ కళ్యాణ్ , చంద్ర బాబు , లోకేష్ లను తిట్టడం తప్ప నువ్వు బందరు ప్రజలకు చేసిన అభివద్ధి ఏమిటో చెప్పాలన్నారు. జిల్లా ఇంఛార్జి మంత్రి రోజా రెడ్డి పర్యాటక మంత్రిగా వున్నారు కనీసం బీచ్ కు కూడా అభివద్ధి నిధులు తెచ్చుకోలేరా ? 10 కోట్ల రూపాయలు బీచ్ కు ఖర్చు చేసి, మరో 10 కోట్లు అభివద్ధికి నిధులు మంజూరు చేసాం వాటిని కూడా తెచ్చు కోలేక పోయారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం వి బాబా ప్రసాద్, పార్టీ పట్టణ అధ్యక్షులు ఇలియాస్ పాషా,రూరల్ అద్యక్షులు కుంచె నాని,మరియు పార్టీ నాయకులు తలారి సోమశేఖర,లంకె నారాయణ ప్రసాద్,గోపి చంద్,బత్తిన దాస్,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు తగ్గిన వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం

ప్రజాశక్తి-పమిడిముక్కల : ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందునా పమిడిముక్కల మండలంలోని పలు చోట్ల జగనన్న ఇళ్ల నిర్మాణాలు ఆగాయాని, వర్షాలు తగ్గిన వెంటనే పనులు ప్రారంభిస్తామని హౌసింగ్ ఎఇ భవానీ ప్రసాద్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని మర్రివాడ, మంటాడ, నారాయ ణపురం, లంకపల్లి గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. ముళ్ళపూడి, తాడంకి, అమ్మినాపురం గ్రామాలలో పనులు ఇంకా మొదలు పెట్టలేదని, త్వరలో పనులు మొదలుపెడతారన్నారు. సొంత స్థలాల్లో ఇళ్లు కట్టుకునే వారికి కూడా డబ్బులు ఇస్తున్నామని, సిమెంటు, ఇసుక, కంకర కూడా ఇస్తున్నామన్నారు.

మణిపూర్ ఘటనపై ఖండన

ప్రజాశక్తి- నందిగామ : మణిపూర్ సంఘటన నిందితులను కఠినంగా శిక్షించాలని బిఎస్‌పి నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం నందిగామ గాంధీ సెంటర్ లో బిఎస్‌పి నాయకులు నిరసన ప్రదర్శనలు చేశారు. ఇన్ని రోజులు అవుతున్నప్పటికి దేశ ప్రధాని స్పందించకపోవడం చాలా శోచనీయం అని బి ఎస్ పి నాయకులు ఖండించారు. దళితుల మీద దాడుల్లో బిజెపి వైఖరిని బిఎస్‌పి ఎంపిటీసి బర్రె. ఉదయ్ కిరణ్ ఖండించారు. దేశంలోని మణిపూర్ రాష్ట్రంలో గత కొన్ని నెలలుగా గిరిజన, దళిత మహిళలు మీద జరుగుతిన్నటువంటి దాడులకు వ్యతిరేకంగా స్థానిక నందిగామలో ని గాంధీ సెంటర్ నందు బహుజన్ సమాజ్ పార్టీ నందిగామ నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షుడు దున్నా. కోటేశ్వరరావు అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బర్రె. ఉదయ్ కిరణ్ పాల్గొని మాట్లాడుతూ దేశం తగలబడుతున్నపిటికి, దళిత, గిరిజన మహిళలు మీద రోజు రోజుకి దాడులు పెరుగుతుంటే వాటిని అరికట్టడంలో ప్రధాని విఫలమయ్యారన్నారు. మణిపూర్ రాష్టాల్లో జరుగుతున్న దాడులు అనేవి దేశ ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిది అని ఆయన తెలిపారు.. ప్రపంచ దేశాలు ముందు దేశపు పరువు పోయింది అని ఆయన తెలిపారు. నియోజకవర్గ అధ్యక్షులు దున్న కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి : ఎసిపి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై నిరంతరం నిఘా పెంచుతామని, సత్ప్రవర్తన కలిగి ఉండాలని వెస్ట్ జోన్ ఎ.సి.పి. కె. హనుమంతరావు తెలిపారు. వన్‌టౌన్, టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ఆదివారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో వెస్ట్ ఎ.సి.పి. హనుమంతరావు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏసిపి హనుమంతరావు మాటాడుతూ రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లపై నిరంతరం పటిష్టమైన నిఘా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురిచేయటం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. రౌడీషీటర్లు నిరంతరం నిఘా వుంటుందన్నారు. గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే పి.డి. యాక్ట్ పెట్టి నగర బహిష్కరణ కూడా చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సి.ఐ. ఎ. సుబ్రహ్మణ్యం, ఎస్ఐలు పాల్గొన్నారు.

కౌన్సిలింగ్ ఇస్తున్న వెస్ట్ జోన్ ఎసిపి హనుమంతరావు

పేలిన గ్యాస్ సిలిండర్ : తప్పిన పెనుప్రమాదం

వివరాలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ ఉమ్మడి చంటి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కొత్తపేట బ్రాహ్మణ వీధిలోని రామాలయం నందు గల మండల ఝాన్సీ నివాసంలో ఆదివారం ఇంటిలో గ్యాస్ సిలిండర్ పేలుడు సంభవించి మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని, ప్రమాద పరిస్థితిని తెలుసుకున్నారు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేశారు. అక్కడకు చేరుకున్న ఫైర్ ఇంజన్ సిబ్బంది మంటలను అదుపుచేయటంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాద విషయాలను స్థానికులు తొత్తడి భరత్ నాగరాజు మరియు స్థానికులు కార్పొరేటర్‌కు వివరించడం జరిగింది. ఫైర్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయటం పట్ల సిబ్బందిని, కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

ప్రజాశక్తి- నందిగామ : రౌడీషీటర్లు చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. ఆదివారం నాడు నందిగామ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రత పరిరక్షణ కొరకు కమిషనర్ కాంతి రానా టాటా ఆదేశాల మేరకు ఏసిపి జనార్దన్ నాయుడు ఆధ్వర్యంలో సిఐ హనీష్ టౌన్ పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ హనీష్ రౌడీషీటర్లతో మాట్లాడుతూ ప్రజాశాంతికి భంగం కలిగించే విధముగా రౌడీ షీటర్లు ఏ విధమైన అవంతరాలు కలిగించరాదని చట్టానికి అనుగుణంగా నడుచుకోవాలని చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు చేస్తామని సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పండు దొర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు వాసవీ క్లబ్ సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : వాసవి క్లబ్ గుడ్లవల్లేరు వారి ఆధ్వర్యంలో ఆదివారం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఐదుగురికి రెండు వందల చొప్పు పెన్షన్ అందించారు. అలాగే వీధి వ్యాపారస్తులకు గొడుగులు పంపిణీ చేశారు. అలాగే కంతేటి వెంకట సుబ్బారావు సహకారంతో పేద బ్రాహ్మణ విద్యార్థికి రూ. 5000 ఆర్థిక సహకారం అందించారు. అలాగే కొల్లిపర పార్థ సారథి, నాగేశ్వరరావు సహకారంతో కన్యకా పరమేశ్వరి దేవాలయం నకు వెయ్యి లీటర్‌ల వాటర్ ట్యాంక్ బహుకరించారు. జిల్లా గవర్నర్ మాజేటి రామచంద్రరావు పర్యవేక్షణలో ఈ సేవా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ సెక్రటరీ ఆలపాటి ప్రభాకర రావు, క్యాబినెట్ ట్రెజరర్ డివిఎకె సత్యనారాయణ, జిల్లా వైస్ గవర్నర్ కొత్త గణేష్ బాబు, జీల్లా జాయింట్ సెక్రటరీ మోహన్ బాబు, రీజియన్ చైర్మెన్ చిట్టూరి శ్రీనివాస రావు, రీజియన్ సెక్రటరీ బిఎన్‌వి సుదర్శన్ పాల్గొన్నారు.

గుప్పెడు మనసు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

'గుప్పెడు మనసు' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-గుడివాడ : తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వాసవిచౌక్‌లోని ఆర్యవైశ్య కళ్యాణ వేదికలో ప్రముఖ రచయిత్రి యలమర్తి అనురాధ రచించిన కథా సంపుటి గుప్పెడు మనసు పుస్తకాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ వల్లూరిపల్లి సుబ్రహ్మమణేశ్వరరావు అవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు తెలుగు భాషా సమన్వయకర్త డిఆర్‌డి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వల్లూరిపల్లి మాట్లాడుతూ తెలుగుభాష పరిరక్షణకు రచయితలు, సాహితవేత్తలు చేస్తున కృషి అభినందనీయమన్నారు. సమీక్షకులు డాక్టర్ కొడాలి సోమసుందరరావు మాట్లాడుతూ అనురాధ రచించన గుప్పెడు మనసు సంపుటిలోని కథలు మానవత్వం, ఆప్యాయత అనుబంధం, కుటుంబ సంబంధాల ప్రాముఖ్యతకు పెద్దపీట వేశారన్నారు. అనతరం రచయిత్రి అనూరాధను పలు సంస్థలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గజల్ గాయకుడు మోకా మాధవరావు, రచయిత వంగా శ్రీనివాస్, కృష్ణా ఆర్స్ కల్చలర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు పి.వి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బాలకృష్ణ టౌన్వైడ్ ఫ్యాన్స్ నూతన అధ్యక్షుడిగా విజయ్ భాస్కర్

ప్రజాశక్తి- మచిలీపట్నం అర్బన్ : స్థానిక తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కార్యాలయంలో ఆదివారం బాలకృష్ణ టౌన్వైడ్ ఫ్యాన్స్ నూతన కార్యవర్గం ఎన్నిక కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, బొర్రా గాంధీ, కుమార్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. నందమూరి బాలకృష్ణ టౌన్ వైడ్ ఫ్యాన్స్ నూతన అధ్యక్షులుగా విశ్వనాథపల్లి విజయభాస్కరును ఎన్నుకున్నారు. అలాగే నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షులు వెంకన్న, ప్రధాన కార్యదర్శి చిల్లిముంత ప్రవీణ్ లకు కూడా అభిందనలు తెలిపారు. నూతన అధ్యక్షులు విజయ్ భాస్కర్ మాట్లాడుతూ మచిలీపట్టణం బాలయ్య అభిమానులందరినీ కలుపుకొని వచ్చిన అవకాశాన్ని భాద్యతగా తీసుకొని బాలయ్య కార్యక్రమాలను నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెపాటి గోపీచంద్, బత్తిన దాస్, సాతులూరు నాంచారయ్య, అజంతా స్టూడియోస్ అధినేత గౌస్ బాషా, ఎన్బికె సేవ సమితి యుగంధర్, విజయ భాస్కర్ ఫ్రెండ్స్ సర్కిల్, విశ్వనాథపల్లి దుర్గ ప్రసాద్, విశ్వనాథపల్లి హరిప్రసాద్ పాల్గొన్నారు.

టెంట్‌హౌస్ ప్రారంభం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలో కొల్లూరి సాయి రాంబాబు ఏర్పాటు చేసిన లక్ష్మీ తిరుపతమ్మ తల్లి టెంట్ హౌస్‌ను టిడిపి నాయకులు మండలి వెంకట్రామ్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల ఉప సర్పంచ్ అయినపూడి భానుప్రకాష్, అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దిరిశం వెంకట్రావు, మాజీ ఎంపీటీసీ గువ్వాబత్తిన నాగేశ్వరరావు, టీడీపీ మండల కార్యదర్శి పరిశె చలపతిరావు, కొల్లూరి శివకుమార్, 3 వ వార్డు మెంబరు మోత్కూరి కోటినాగులు (కోటి), మాజీ సర్పంచి పెనుమాక సుదర్శనరావు, కనుమూరి సుబ్రహ్మణ్యం, ఉండ్రకొండ రవితేజ, కొల్లూరి సురేష్, గురిందపల్లి రాజా, కొల్లూరి రామారావు, షేక్ నజీర్ బాషా పాల్గొన్నారు.

ఆస్పత్రిని ప్రారంభిస్తున్న మంత్రి విడదల రజిని

మెడ్సి ఆస్పత్రి ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్థానిక మొగల్రాజపురంలో ఆదివారం మెడ్సి హాస్పిటల్స్ ప్రారంభం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. హాస్పిటల్ ఎండి శిరీషా రాణివిశిష్ట అతిథులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయవాడలో తమ మొదటి శాఖను ప్రారంభిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి 8 శాఖలు నిర్వహిస్తున్నామని ఐవిఎఫ్ తల్లి పిల్లలు సంరక్షణతో పాటు కొత్తగా రిహబ్ అనే నూతన పద్ధతికి శ్రీకారం చుడుతున్నామని, గుండె, సంబంధిత వ్యాధులు, పక్షవాతం ,వచ్చినవారు త్వరగా కోలుకోవడానికి హైదరాబాదులో మెడ్సిన్ బ్లూమ్స్ అని నూతనంగా చైల్డ్ వెల్నెస్ సెంటర్ ప్రారంభిస్తున్నామని ఆంధ్రప్రదేశ్‌లోనే తొలిసారిగా అక్టోబర్ నాటికి వైజాగ్‌లో అడ్వాన్స్ రిహబ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నామని, విజయవాడ పట్టణ వాసులకు మా సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని ఆమె అన్నారు. మా హాస్పిటల్స్‌లో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, అనుభవిజ్ఞులైన, డాక్టర్ల పర్యవేక్షణలో సేవలు అందిస్తామని ఆమె అన్నారు. అందరి ఆశీస్సులు మా సంస్థపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ డాక్టర్లు హాస్పిటల్ సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎరువులను చూపిస్తున్న క్రిషానా ఫాస్కెమ్ లిమిటెడ్ ప్రతినిధులు

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎరువులు

విజయవాడ : అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన భారత్ డిఎపి, భారత్ యస్.పి.కె అనబడే కాంప్లెక్స్ ఎరువులను క్రిషానా ఫాస్కెమ్ లిమిటెడ్ వారు రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రిషానా ఫోస్కెమ్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ ఓస్వాల్ మాట్లాడారు. ఈ ఆధునిక రెండు రకాల కాంప్లెక్స్ ఎరువుల కంపెనీ వారి మాస్టర్ డిస్ట్రిబ్యూటర్ అయిన మునారా ఆగ్రో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా రాష్ట్ర రైతాంగానికి అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ఎరువులు పంట ఉత్పత్తిని గణనీయంగా పెంచగలవని తెలిపారు. వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ ఎరువులలో మొదటిదైన డిఎపి లో 18 శాతం నైట్రోజన్ ఉండడం వలన పంట యొక్క వేళ్ళు గట్టిపడడమే కాకుండా పటిష్టంగా తయారవుతాయని తద్వారా మొక్కలు ఆరోగ్యంతో ఎదగటమే కాకుండా వివిధ వాతావరణ పరిస్థితులను తట్టుకుంటుందని చెప్పారు. ఒక యస్ పి కె ఎరువు వాతావరణంలోని తేమను ఏ మాత్రం గ్రహించదని తద్వారా ఎరువు యొక్క నాణ్యత దెబ్బతినకుండా ఉంటుందని తెలిపారు. అంతే కాకుండా తాము ప్రవేశ పెట్టిన ఈ ఉత్పత్తులకు సంబంధించిన ఎరువులలోని కణికలు గట్టిగా, పటిష్టంగా, సమానమైన పరిమాణంతో ఉండడం వలన పొలంలో సమాన స్థాయిలో వినియోగించబడి తద్వారా వాటి ఫలితాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు. అనంతరం మునారా ఆగ్రో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ సియస్ఆర్.నాయుడు మాట్లాడారు. ఎరువులు సరసమైన ధరలకే అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ఎరువులు ఎలా వాడాలో వివరించి చెప్పారు.

ట్రస్ట్ జాయింట్ సెంటర్ ప్రారంభం

ప్రజలకు అందుబాటులో అత్యాధునిక రోబోటిక్ వైద్య సేవలు

- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

ట్రస్ట్ జాయింట్ సెంటర్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్, ఆస్పత్రి సిబ్బంది

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రపంచ స్థాయి సాంకేతిక సదుపాయాలతో, దేశ విదేశాల్లో సుశిక్షితులైన నిపుణుల ఆధ్వర్యంలో, కీళ్ల సంరక్షణకు ప్రత్యేక కేంద్రంగా తీర్చిదిద్దబడిన ట్రస్ట్ జాయింట్ సెంటర్ ఆదివారం ప్రారంభించబడింది. బెంజ్ సర్కిల్ సబ్ రిజిస్ట్రారు కార్యాలయం రోడ్డులో జరిగిన హాస్పిటల్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా, మరో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు, వైసిపి నేతలు దేవినేని అవినాష్, బొప్పన భవకుమార్, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై ట్రస్ట్ జాయింట్ సెంటర్ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర మంత్రి జోగి రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అత్యాధునిక రోబోటిక్ వైద్య సేవలను ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తేవడం అభినందనీయమని అన్నారు. ట్రస్ట్ హాస్పిటల్ ద్వారా ప్రజలకు సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న డాక్టర్ యు.వెంకటరమణ సారథ్యంలో ప్రపంచస్థాయి ఆసుపత్రి నెలకొల్పబడటం హర్షణీయమని మంత్రి కొనియాడారు. ప్రఖ్యాత ఆర్థోపెడిక్ సర్జన్, ట్రస్ట్ జాయింట్ కేర్ చైర్మన్ డాక్టర్ యు. వెంకట రమణ మాట్లాడుతూ.. కీళ్ల సమగ్ర సంరక్షణ, దెబ్బతిన్న కీళ్ల పనితీరును పునరుద్ధరించే లక్ష్యంతో ట్రస్ట్ జాయింట్ సెంటర్ ఏర్పాటయిందని అన్నారు. అనుభవజ్ఞులైన సర్జన్ల బృందం, అధునాతన జాయింట్ సేవింగ్ కార్టిలేజ్‌తో పునరుత్పత్తి చికిత్సలు, రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్స్, కీళ్ల సమస్యలు, క్రీడా గాయాలకు నిరంతర సేవలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ వెంకటరమణ వెల్లడించారు. అమెరికా, జర్మనీ దేశాల్లో శిక్షణ పొందిన ఆర్థోస్కోపీ, రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ యు. భార్గవరామ్ మాట్లాడుతూ, నూతన హాస్పిటల్ నందు ప్రపంచంలోనే ఏకైక పుల్లీ ఆటోమేటెడ్ రోబో 'క్యువిస్' అందుబాటులో ఉంటుందని, రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ చికిత్సలతో మెరుగైన ఫలితాలను సాధించ వచ్చని డాక్టర్ వెంకట రమణ వివరించారు. క్యువిస్ రోబోతో కచ్చితమైన కోత, పరిపూర్ణ అమరిక, తక్కువ నొప్పి, సహజసిద్ధమైనదిగా ఉండే జాయింట్ రీప్లేస్మెంట్ సాధ్యమవుతుందని, రోబోటిక్ చికిత్సతో అతి తక్కువ సమయంలోనే పేషెంట్ కోలుకోగలుగుతారని వివరించారు. ట్రస్ట్ జాయింట్ సెంటర్‌లో అందుబాటులో ఉన్న అంతర్జాతీయ స్థాయి చికిత్సలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ భార్గవరామ్ కోరారు. కాంప్లెక్స్ ట్రామా, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ సీహెచ్.ఎన్. నిశాంత్ మాట్లాడుతూ, ట్రస్ట్ జాయింట్ సెంటర్ ద్వారా నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ కీళ్ల పునరుద్ధరణ, కీళ్ల పునర్నిర్మాణం తదితర ఆధునిక చికిత్సలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిటికల్ కేర్, అనస్థీషియా నిపుణులు డాక్టర్ ఎస్. పావన ఫణి, వివిధ రంగాలకు చెందిన నగర ప్రముఖులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజాబ్యాలెట్, సంతకాల సేకరణ

విద్యుత్ చార్జీల భారాల రద్దు కోరుతూ సితార సెంటర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా బ్యాలెట్

ప్రజాశక్తి - అజిత్ సింగ్‌నగర్ : కేంద్రంలో బి.జె.పి రాష్ట్రంలో వై.సి.పి ప్రభుత్వాలు విద్యుత్ సంస్కరణ పేరిట నెలనెలా పెంచుతున్న కరెంటు ఛార్జీలు ఉపసంహరించాలని ప్రజలకు భారంగా మారే స్మార్ట్ మీటర్లు మాకు వద్దు అని కోరుతూ సి.పి.ఎం ఆధ్వర్యంలో ఈరోజు ఆదివారం సింగ్‌నగర్ ఫ్లైవోవర్ రోడ్డు వద్ద ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సి.పి.ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ ఆదానీ లాభాల కోసం బి.జె.పి, వై.సి.పి ప్రభుత్వాలు వెంపర్లాడుతున్నాయని తెలిపారు. ప్రజలకి నెల కరెంటు చార్జీలు పెంచుతూ కరెంటు వైర్ పట్టుకోకుండానే కరెంటు బిల్లు చూస్తే షాక్ కొట్టే విధంగా కరెంటు చార్జీలు పెంచుతున్నారని ఇప్పటికే కూరగాయల ధరలు ఆకాశానికి ఎక్కాయిని టమాటా కోసం గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన పరిస్థితికి ప్రజలను వై.సి.పి ప్రభుత్వం తెచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లైవోవర్ రోడ్డు వద్ద జరిగిన ప్రజా బ్యాలెట్ లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి. రమణారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె. శ్రీదేవి, నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.దుర్గారావు, నగర కమిటీ సభ్యులు సి.హెచ్ శ్రీనివాస్, ఎస్.కె పీరు సాహెబ్, నాయకులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ : విద్యుత్ ఛార్జీలు నయా పైసా పెంచను ధరల నియంత్రణకు శ్రీకరణ నిధి ఏర్పాటు చేస్తానని ప్రజలపై భారాలు వేయనని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గడిచిన నాలుగు సంవత్సరాల పరిపాలనలో రూ.25 వేల కోట్లు భారాలు ప్రజలపై వేయడం అన్యాయమని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు తెలిపారు. విద్యుత్ చార్జీల భారాలను నిరసిస్తూ పార్టీ పిలుపు మేరకు సితార సెంటర్‌లో సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రజా బ్యాలెట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయి సత్యబాబు పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఏడాది విద్యుత్ చార్జీలు పెంచడంతోపాటు ప్రతి నెల పెంపుదల చేసే ట్రూ అప్ చార్జీల బారాలు, ఇంధనపు సర్దుబాటు చార్జీలు భారాలు వేస్తూ సామాన్యుల మాడు పగలగొడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం 44వ డివిజన్ కార్యదర్శి ఆర్. మోహన్ 45వ డివిజన్ కార్యదర్శి ఏ. శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కుందనాల శేషుమణి, అప్పలరాజు, సుదర్శన్, ఎస్కే మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆమడదూరంలో అభివృద్ధి

ప్రజాశక్తి వీరులపాడు : ఎన్టీఆర్ జిల్లా మండలంలో జుజ్జూరు గ్రామంలో ప్రజా సమస్యలపై అధ్యయన యాత్రలో భాగంగా సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రజలు నివాస ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జుజ్జూరు బీసీ కాలనీలో 200 మంది ఇటుక కార్మికులు నివాస ప్రాంతాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు ప్రతి సంవత్సరం నవంబర్ నుండి మే మొదటి వారం వరకు వివిధ ప్రాంతాల్లో తమ జీవనోపాధి కోసం వలస వెళ్లి ఇటుక మట్టి పనులతో పాటు ఇతర పనుల కోసం పెద్ద ఎత్తున వెళ్తుండేవారు గత 30 సంవత్సరాలు క్రితం దేవినేని వెంకటరమణ ఆధ్వర్యంలో 400 మందికి నివాస స్థలాలు ఏర్పాటు చేశారు ఎక్కువ మంది పేదలు ఇల్లు నిర్మించుకొని ఇక్కడే తలదాచుకుంటున్నారు. ఎన్నికల సమయంలో తప్ప నాయకులు మా కాలనీకి రాటలేదని కనీసం కూరగాయలు రేషన్ ద్విచక్ర వాహనాలు కూడా రాలేని పరిస్థితి ఉన్నదని రోడ్ల పరిస్థితి తో పాటు రోడ్డు విరువైపులా ఇతర మొక్కలు అడవిలాగ పెరగడంతో దోమలు పాములు ఇళ్లల్లోనే సంచరిస్తున్నాయని వాపోయారు. విద్యుత్తు తాగునీరు ఇటువంటి సౌకర్యాలు అందలేదని గ్రామానికి చెందిన నాగేంద్రమనే మహిళలు ఆవేద వ్యక్తి చేసింది ఆరోగ్య శాఖ అధికారులు కానీ ఎటువంటి వైద్య సదుపాయాలు కూడా కల్పించడం లేదని బీసీ కాల ప్రజలు సిపిఎం నాయకుల దృష్టికి సమస్యలు తీసుకు వెళ్లారు. దళితులు అధికంగా నివాసం ఉంటున్న కొత్త కాలనీలో ఎటువంటి సిమెంట్ రోడ్డు లేక ప్రజల అవస్థలు పడుతున్నారు. అంగన్వాడి సెంటర్ ఐదు సంవత్సరాల క్రితం కొత్త భవనం ఏర్పాటు చేయడానికి పూనుకున్నారు. ఐదు సంవత్సరాల నుంచి నిర్మాణం జరుగుతూనే ఉంది కానీ నిర్మాణం పూర్తి చేయకుండానే అలాగే వదిలేశారు. దానివల్ల అనేక అసాంఘిక కార్యక్రమాలు జరుగుతు న్నాయని మహిళలు వాపోతున్నారు. కొత్త భవనం ఏర్పాటు కాకపోవడంతో ఎస్సీ కాలనీ అంగన్వాడి సెంటర్ అద్దె భవనంలో ఏర్పాటు చేస్తున్నారని మహిళలు అంటున్నారు. గ్రామంలో పారిశుద్ధ నిర్వహణ లేదని అంటున్నారు గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల మురుగునీరు పెద్దఎత్తున నిల్వ ఉండటంతో అనేకమందికి చర్మ రోగాలు వస్తున్నాయని దురదలు పెరుగుతున్నాయని గ్రామ పెద్దలు వాపోతున్నారు. ఈ సందర్భంగా సిపిఎం యన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట.కళ్యాణ్ మాట్లాడుతూ పాలకులు మారుతున్న పేదలు నివసిస్తున్న నివాస ప్రాంతాల్లో ప్రజా సమస్యలు పరిష్కరించట్లేదని వెంటనే ప్రజా సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

మాట్లాడుతున్న ఫుడ్ ప్రాసెసింగ్ అధికారి సుభాష్

మహిళల అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి - భవానీపురం : మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటమే ప్రభుత్వ ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ అన్నారు. ఆదివారం గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చిరు ఫుడ్ వ్యాపారులకు ఏపి ఫుడ్ ప్రోసెసింగ్ సొసైటీ వారు అందిస్తున్న యూనిట్ల అవగాహన కార్యక్రమం యన్‌టిఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ మహిళా సంఘాల ప్రతినిధులతో చైర్మన్ తోలేటి శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఫుడ్ ప్రోసెసింగ్ సొసైటీ ప్రాజెక్ట్ హెడ్ కె.సుభాష్ కిరణ్ విచ్చేసి మహిళలకు ఫుడ్ యూనిట్లు, బ్యాంక్ రుణ సౌకర్యం, సబ్సిడీ, మార్కెటింగ్ అంశాలపై అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు వీలల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.